జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 22 మార్చి 2025 | సంపుటి: 18 | సంచిక: 14 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సర , ఫాల్గుణ మాసము , ఉత్తరాయణము , శిశిర రుతువు, సూర్యోదయం : 06:21 AM , సూర్యాస్తమయం : 06:31 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో నోట్ల కట్టలు

అగ్నిప్రమాద సమయంలో గుర్తించిన సిబ్బంది
ఐటి అధికారులకు సమాచారం ఇచ్చి కట్టలు స్వాధీనం
ఆలస్యంగా వెలుగుచూసిన ఘటనపై కొలీజియం విచారణ

న్యూఢిల్లీ,మార్చి21(ప్రజాజ్యోతి): ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో నోట్లకట్టలు వెలుగు చూడడం కలకలం

మిగతా1 2లో..

## హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

- కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ
- సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్
- 18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్

బెంగళూరు,మార్చి21(ప్రజాజ్యోతి): కర్ణాటకలో మంత్రులు సహా అనేక మంది ముఖ్యనేతలే లక్ష్యంగా కొనసాగుతోన్న 'హనీ ట్రాప్'వ్యవహారం తీవ్ర

మిగతా 2లో..



## బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

- వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్
- ఇంధనశక్తిలో స్వావలంబనకు నిదర్శనమన్న మోడీ

న్యూఢిల్లీ,మార్చి21(ప్రజాజ్యోతి): ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా

మిగతా 12లో..

## రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం

- హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్, ఇంజనీరింగ్ విద్య మా లక్ష్యం
- కాశ్మీర్‌లో పరిస్థితులు దారికొస్తున్నాయి
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తిలేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి21(ప్రజాజ్యోతి): రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర



హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీా ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు

మిగతా 12లో..

# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

## ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు

## నాబాదర్డ్ చైర్మన్‌ను కోరిన సీఎం రేవంత్

హైదరాబాద్,మార్చి21(ప్రజాజ్యోతి): మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ చైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చ్ 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉ



పయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.

## సీఎంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

అభివృద్ధి పనుల గురించి మాట్లామన్న హరీష్‌రావు
మెడికల్ సీట్లు పెంచాలని కోరిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

హైదరాబాద్,మార్చి21(ప్రజాజ్యోతి): తెలంగాణ అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నేతలు హరీష్ రావు, పద్మారావు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో అరగంటకు పైగా ఇద్దరు భేటీ అయ్యారు. ఇక, సమావేశం తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు, పద్మారావు మీడియాతో చిట్ చాట్ చేశారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఉన్న సమస్య కోసం సీఎం దగ్గరకు వెళ్ళాం.. మేము వెళ్లేసరికి సీఎం రూమ్ నిండా మంది ఉన్నారు.. 15 నిమిషాల పాటు రేవంత్ రెడ్డితో ఏమి మాట్లాడలేదు.. ఆ తర్వాత పద్మారావు నియోజకవర్గంలో కేసీఆర్ మంజూరు చేసిన హై స్కూల్, కాలేజీ పనులను వెంటనే ప్రారంభించాలి కోరాం.. సీఎం వెంటనే వేం నరేందర్ రెడ్డికి ఓ పేపర్ ఇచ్చి చేయమని చెప్పారు.. పద్మారావు రమ్మన్నాడు అని నేను కూడా వెళ్ళాను అని హరీష్ రావు చెప్పుకొచ్చారు. ఇక, డీ లిమిటేషన్ పై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో పెట్టిన మీటింగ్ ను బహిష్కరించామని హరీష్ రావు తెలిపారు. చెన్నైలో జరిగే మీటింగ్ కాంగ్రెస్ ఆర్గనైజ్ చేయట్లేదు అని వెల్లడించారు. డీఎంకే పార్టీ వాళ్ళు పిలిచారు అని మేము వెళ్తున్నాం.. డీఎంకే మాకు ఫ్రెండ్లీ పార్టీ అని పేర్కొన్నారు. అయితే, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై పీసీ ఘోష్ కమిటీ నివేదిక గురించి నాకు తెలియదు.. అది ఎప్పుడు వస్తుందో కూడా నాకు గుర్తు లేదు అని తేల్చి చెప్పారు. అలాగే, వీరితో పాటు మాజీ మంత్రి మల్లారెడ్డి ఫ్యామిలీ సైతం సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. మెడికల్ కాలేజీ సీట్ల పెంపు కోసం ముఖ్యమంత్రిని కలిసినట్లు- తెలిపారు.

# అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్

## ఉచితంగా ఎల్ఆర్ఎల్ చేస్తామని మాటతప్పిన రేవంత్

- రైతు రుణమాఫీలోనూ మోసాలు
- అందరికీ అందని రైతు భరోసా సాయం
- శాసనసభ చర్చల్లో మాజీమంత్రి హరీశ్‌రావు
- అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం
- మండల వద్ద ప్లకార్డులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు నిరసన



హైదరాబాద్,మార్చి21(ప్రజాజ్యోతి): రేవంత్‌రెడ్డి సర్కార్ చెప్పేవన్నీ అబద్ధాలేనని, వారు ఒకటి చెప్తే ఇంకోటి చేస్తారని.. రాష్ట్రంలో గందరగోళ పరిస్థితి ఉందని మాజీమంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఎన్నికల ముందు మార్పు పేరుతో వాగ్దానాలు ఇచ్చారని, ఎన్నికల తర్వాత ఆ వాగ్దానాలను ఏమార్చరని అన్నారు. ఎన్నికల ముందు ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తామన్నారని, ఇప్పుడేమో ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల నుంచి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రుణమాఫీకి రూ.31 వేల కోట్లు సమీకరించుకున్నట్లు చెప్పారని, రూ.20 వేల కోట్లు మాత్రమే మాఫీ చేసినట్లు ఒప్పుకున్నారని వెల్లడించారు. శాసన సభలో బడ్జెట్‌పై చర్చను హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ఏడాది బడ్జెట్

మిగతా 2లో..

## రోడ్లపై హరీష్‌రావు గొప్పలు

- బీఆర్ఎస్ హయాంలో గ్రామాలకు పెద్ద ఎత్తున రోడ్లు
- వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక పిల్లను ఇవ్వడం లేదన్న స్పీకర్
- దిమ్మతిరిగి షాక్‌కు గురైన హరీష్‌రావు
- గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకే రోడ్లు వేశారన్న కోమటిరెడ్డి
- బడ్జెట్‌పై చర్చలో పరస్పర విమర్శలు
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు

హైదరాబాద్,మార్చి21(ప్రజాజ్యోతి): వికారాబాద్ జిల్లాలో రోడ్లు లేక, గ్రామాల్లో పిల్లలు ఇవ్వలేని దస్థితి ఉందని స్పీకర్ ప్రసాదరావు ముక్తసరిగా చేసిన వ్యాఖ్య.. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల గురించి మాట్లాడిన హరీష్ రావుకు షాక్ తగిలినట్లు అయ్యింది. బడ్జెట్ చర్చలో హరీష్ రావు మాట్లాడుతూ..బిఆర్ఎస్ హయాంలో ప్రతి గ్రామానికి, మండలానికి రోడ్డుల వేశామని అన్నారు. తమ ప్రభుత్వం గ్రామీణ రోడ్లకు అధికంగా ఖర్చుచేసిందని అన్నారు. దీనికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధీటుగా జవాబిచ్చారు. గజ్వెల్, సిరిసిల్ల, సిద్దపేట తప్ప రాష్ట్రంలో ఎక్కడా రోడ్లు వేయలేదన్నారు. కాంగ్రెస్ హయాంలో వేసినవే తప్ప పదేళ్లలో ఎక్కడా లేవన్నారు. అలాగే ఈ మూడు నియోజకవర్గాల కోసం

మిగతా 2లో..



## ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ

హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రారంభం
సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి21(ప్రజాజ్యోతి): రాష్ట్రంలోని తెల్ల రేషన్‌కార్డుదారులకు ఉగాది నుంచి రేషన్ షాపులలో సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. ఉగాది రోజున హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్నిబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంబించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీసమేతంగా మటంపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో పూజ అనంతరం

మిగతా 12లో..

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

- తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం
- ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో పశ్నా పత్రం
- పదో తరగతి విద్యార్థులు షాక్..
- రెండుగంటల సమయం వృథా
- విచారణకు ఆదేశించిన కలెక్టర్
- మంచిరాల జిల్లాలో ఘటన



హైదరాబాద్,మార్చి21(ప్రజాజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.

## నోటిఫికేషన్ల విడుదలకు డిమాండ్

ఓయూలో తెలంగాణ జేఏసీ ఆందోళన

హైదరాబాద్,మార్చి21(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మెయిన్ లైబ్రరీ ఎదుట నిర్వహించిన నిరసన అనంతరం జేఏసీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్

# తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్

- సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి
- 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు
- బెట్టింగ్ ప్రమోషన్‌లో దూకుడుపెంచిన పోలీసులు
- 108 బెట్టింగ్ యాప్స్ బ్లాక్



హైదరాబాద్,మార్చి21(ప్రజాజ్యోతి): తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. 2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్ అయింది.. మొత్తం 108 ఇల్లీగల్ యూఆర్ఎస్‌లను బ్లాక్ చేశాం.. చైనీస్ యూఆర్ఎల్‌లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ పంపుతున్నారు.. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు. వేరు వేరు ప్రాంతల నుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జీయో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుంది.. స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్దం.. గేమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గెమింగ్ కంపెనీ లేదని పేర్కొన్నారు. అయితే, గేమింగ్ కంపెనీ ఏర్పాటు- చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే.. స్కిల్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ సూచించారు. స్కిల్ గేమ్, నాన్ స్కిల్ గేమ్స్ తో సంబంధం లేదు.. ప్రతి గేమ్ వలన నష్టాలు ఉన్నాయి.. స్కిల్ గేమ్స్, నాన్ స్కిల్ గేమ్స్ పైనా లీగల్ అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. భారత చట్టాల ప్రకారం ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 15 కేసులు నమోదు చేశారు.

మిగతా 2లో..

అక్షరానికి సామాజిక ప్రయోజనం కలిగించే
పాత్రికేయ వృత్తిలో
చేరాలనుకుంటున్నారా?
సమాజాభివృద్ధి పట్ల ఆకాంక్ష, భాష మీద పట్టు
మీకు ఉంటే ఈ ప్రకటన కచ్చితంగా మీ కోసమే



ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారీగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
శ్రీనివాస్ రెడ్డి - 9440231967
భిక్షారెడ్డి - 7989694528
జాతీయ తెలుగు దిన పత్రిక ప్రజాజ్యోతి ప్రతి అక్షరం ప్రజల కోసం

# సంపాదకీయం

## దక్షిణాధిపత్య రాజకీయం !

దక్షిణ రాష్ట్రాల్లో పాగా వేయలన్నది బిజెపి ఆశ..దాన్ని డ్డుకోవాలన్నది డిఎంకె తదిర ప్రాంతీయ పార్టీల వ్యూహం. అందుకే తొలుత హిందీ వ్యతిరేకతతో మొదలైన యుద్ధం ఇప్పుడు డీ లిమిటేషన్ వ్యవహారం తెరపైరకి తెచ్చారు. నిజానికి డీ లిమిటేషన్ వల్ల ప్రజలకు ఒరిగేదేమీ లేదు. అయితే రాజకీయం కనుక రచ్చ చేయాలన్నదే రాకీయ పార్టీల లక్ష్యం. మొన్న పార్లమెంట్ ఎన్నిల్లో బిజెపి కోరుకున్న 400 మార్కును దాటలేక పోయారు. దీంతో కొత్త వ్యూహాలను అమలు చేసేందుకు సిద్ధం అవుతారని అందరికీ తెలుసు. బిజెపిని అధికారం నుంచి తొలగించకుండా పక్కాగా ప్లాన్ చేయడమెలా అన్నది మోడీ ద్వయానికి బాగా తెలుసు. అందుకే వారు దక్షిణాది వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ఉత్తరాదిలో రాముడు రక్షిస్తాడన్న ధీమా వచ్చేసింది. రామనామం ఉత్తరాదిలో ఊపేస్తోంది. అనన్య సాధ్యమైన అయోధ్య సాకారం అయ్యింది. దీంతో ఉత్తరాదిలో బిజెపికి తిరుగులేదన్న విధంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ దక్షిణాది పరిస్థితి వేరు. కర్నాటక కూడా చేజారిపోయింది. తెలంగాణలో వచ్చిన అవకాశాన్ని చేజేతులా జారవిడుచుకున్నారు. తెలంగాణలో 17 సీట్ల కోసం పోటీపడి 8సీట్లు సాధించారు. ఇదే తరహాలో మిగతా రాష్ట్రాల్లోనూ గెలవాల్సి ఉంది. ఒడిషాలో అధికారం చేపట్టారు. అందుకే తమిళనాడు, కర్నాటక, కేరళ, తెలంగాణల్లో పట్టు సాధించేంవదుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దక్షిణాదిని గుప్పిట పెట్టుకోవాలని పట్టుదలగా ఉన్నారని కనిపిస్తోంది. తాజాగా కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ దారికొచ్చారు. మోడీని, ఆయన విదేశాంగ విధానాన్ని సమర్థిస్తున్నారు. ఇలా కొందరు నేతలతో బిజెపిని పొగిడించుకోవడం కూడా ఓ ఎత్తుగడే. తమిళనాట అన్నాడిఎంకె దూరమైనా చిన్నాచితక పార్టీలతో జతకట్టారు. గవర్నర్‌గా ఉన్న తమిళసై మళ్లీ రాజకీయ అరంగేట్రం చేసినా ఫలితం దక్కలేదు. అయితే అన్నామలై అక్కడ గట్టిగానే పోరాడుతున్నారు. బిజెపిని ముందునుంచి ప్రజలు ఉత్తరాది పార్టీగానే గుర్తిస్తూ వచ్చారు. అయితే దానిని తిరగరాస్తూ కర్నాటకలో కాలుమోపారు. కానీ స్థానిక నాయకత్వం నిర్లక్ష్యం, అవినీతి కారణంగా గత అసెంబ్లీ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బిజెపి జాతీయవాదానికి దేశవ్యాప్త ఆమోదం కోసం యత్నిస్తోంది. భారతదేశంలో బిజెపి అంతటా విస్తరించిందని చెప్పుకోవడం కూడా అవసరం. అందుకే విజయం కోసం భారతీయ జనతాపార్టీ తీవ్రంగా యత్నిస్తోంది. గత పదేళ్ల బిజెపి పాలనా కాలం తీసుకుంటే అన్ని రాష్ట్రాల్లో విస్తరించేందుకు చేయని ప్రయత్నం లేదు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా అభివృద్ధి, సెంటిమెంట్ ఎజెండాలను కలుపుకుని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈశాన్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధికి పెద్దపీట వేసింది. బెంగాల్ లోను, దక్షిణ రాష్ట్రాల్లో గెలుపు కోసం బూత్‌లెవల్ కార్యాచరణను అమలు చేస్తోంది. క్షేత్రస్థాయి నుంచి పనిచేసుకుంటూ పథకం ప్రకారం బలాన్ని పెంచుకోగలిగిన శక్తిని బీజేపీ ప్రదర్శిస్తోంది. కార్యశీలురైన నాయకులు, కార్యకర్తలు దండిగా ఉన్నారు. ఫలితాలు ఎట్లా ఉన్నా, వారు అలుపెరగకుండా ప్రయత్నాలన్ని చేస్తూనే ఉన్నారు. కర్ణాటక అపజయం బీజేపీకి కొత్తేమీ కాదు. పొత్తులతోనో, ఫిరాయింపులతోనో బీజేపీ కర్ణాటకలో ఒకటి రెండుసార్లు అధికారంలోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు ఒక మైనర్ భాగస్వామిగా అయినా ప్రభుత్వంలో ఉన్నది. తెలంగాణలో తగినంత ఉనికితో ఎప్పటి నుంచో సత్తా చాటుతోంది. గత పార్లమెంటు ఎన్నికలలో 8 స్థానాలతో, సుమారు 20 శాతం ఓట్లతో తన ఉనికిని విస్తరించుకోగలిగింది. కేరళలో 2016లో ఒక ఎమ్మెల్యేను గెలిపించుకున్న బీజేపీ, 2021లో 11 శాతానికి పైగా ఓట్లను సంపాదించింది. అక్కడక్కడా ఉనికిలో ఉన్నప్పటికీ దక్షిణాది ఇంకా పట్టుబడలేదన్న లోటు మాత్రం బీజేపీకి ఉన్నది. దక్షిణాదిలో విస్తరించాలన్న ఆకాంక్ష బీజేపీకి, మోదీకి అంతిమలక్ష్యంగా మారింది. అందుకే దక్షిణాదిపై ఎక్కువగా దృష్టి సారించారు. తమిళనాట చెలరేగుతున్న నిరసలు, ఉద్యమాలను తమకు అనుకూలంగా మలచుకుంటున్నారు. హిందీ వ్యతిరేకతను ప్రజలే ఛీత్కరించుకునేలా చేస్తున్నారు. డీలిమిటేషన్ కారణంగా ఉత్తరాదిలో మరిన్ని సీట్లు పెరిగే అవకాశమున్నట్లు డిఎంకు తదితర పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. తమిళనాడు, కేరళల్లో ప్రస్తుతానికి పరిస్థితి ఆశాజనకంగా ఉంది. మోడీ వ్యక్తిగత ఛరిష్మా కూడా పనిచేస్తోంది. ఆ రెండు రాష్ట్రాల్లో గతం కంటే ఓట్లు, సీట్లు పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. కర్ణాటకలో ఇప్పటికే కాంగ్రెస్ పాలన మీద విముఖత కలిగిందన్న ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉన్న బలాన్ని నిలుపుకోవడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి ఏర్పాటు కావడంతో అక్కడ విజయం సాధించడం ద్వారా కొంత పట్టు నిలుపుకుంది. పవన్ కళ్యాణ్ పేరుకు జనసేనానిగా ఉన్నా, ఆయన ఆశలు,ఆశయాలు బిజెపితో పెనవేసుకుంటున్నాయి. ఆయన వీరికి తురుపుముక్కగా ఉంటారనడం లో సందేహం లేదు. ఈ కలయిక దీర్ఘకాలికంగా బీజేపీ విస్తరణ ప్రయత్నాలకు తోడ్పడగలదు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ప్రభావం గణనీయంగానే పెరిగింది. ఇప్పుడది ఆ పార్టీకి కీలకమయిన విజయం అవుతుందని భావిస్తోంది. తెలంగాణలో అధికప్రభావం చూపగలిగితే కనుక, బీజేపీ వెంటనే రెండో స్థానానికి, అతి త్వరలో అధికారస్థానానికి చేరుకోగలుగుతుంది. దక్షిణ భారతదేశంలో తమిళనాడుతో పాటు మూడు కేందప్రాలిత ప్రాంతాల్లో పాగా కోసం బిజెపి అహరహరం అందుకే కృషి చేస్తోంది. డిఎంకె ఎత్తులకు పైఎత్తులు వేస్తోంది. వారు చేసే డీలిమిటేషన్, హిందీవ్యతిరేక ఆందోళనలను తనకు అనుకూలంగా మలచుకుంటోంది. తమిళనాడులో గత బీజేపీకి ప్రస్తుత బీజేపీకి పూర్తిగా తేడా కనిపిస్తోంది. రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి క్షేత్రస్థాయిలో పార్టీ బలపడుతూ వస్తోంది. పాదయాత్రలతో పాటు.. డీఎంకే అవినీతిపై ఆయన ఆరోపణలు చేస్తూ.. ఆధారాలు విడుదల చేశారు. దీంతో డీఎంకే సైతం బీజేపీని టార్గెట్ చేయడం మొదలుపెట్టింది. దీంతో డీఎంకే, అన్నాడీఎంకే మధ్య పోరు.. డీఎంకే, బీజేపీగా అన్నామలై మార్చేశారు. ప్రధాని మోదీ సైతం తమిళనాడుపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇలా కేరళలోనూ ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో బిజెపికి కేంద్రంలో అధికారంలో ఉండడం కలసి వస్తోంది.

## నోటిఫికేషన్ల విడుదలకు డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం ఇప్పటివరకు 13 ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. నోటిఫికేషన్లు ఇంకా విడుదల చేయొద్దని నిరుద్యోగులు కోరుతున్నారని డిప్యూటీ-సీఎం బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంవత్సరానికి రెండున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని దుయ్యబట్టారు . నోటిఫికేషన్లు విడుదల చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వచ్చేనెల 1వ తేదీ లోపు నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే వచ్చే నెలలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిరుద్యోగులతో భారీ సింహగర్జన నిర్వహించనున్నట్లు- తెలిపారు. అప్పటికి స్పందించకపోతే ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ అంశంపై చర్చించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.

## తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్

మొదటిపేజీ తరువాయి..

ఆయా బెట్టింగ్ యాప్స్ గుర్తించే పనిలో పడ్డారు పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులు, ప్రమోటర్లను నిందితులుగా చేర్చనున్నారు. అయితే బెట్టింగ్ యాప్స్ కేసులపై పోలీస్‌శాఖ లీగల్ ఒపీనియన్‌కు వెళ్లబోతుంది. స్కిల్ బేస్డ్ గేమ్స్‌కి మాత్రమే ప్రకటనలు చేశామంటున్నారు విజయ్, రానా. అయితే సెలబ్రిటీల నుంచి కీలక అంశాలు రాబట్టిన పోలీసులు. బెట్టింగ్ యాప్స్ నిర్వాహకులపైన ఫోకస్ పెట్టారు. ఇప్పటివరకు 108 అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు బ్లాక్ చేశారు. మరో 133 బెట్టింగ్ ప్లాట్‌ఫామ్స్‌కు నోటీసులు ఇచ్చారు. బెట్టింగ్ వెబ్‌సైట్లు తెలంగాణలో యాక్సెస్ కాకుండా. జియో-ఫెన్సింగ్ టెక్నాలజీతో చర్యలు తీసుకుంటోంది. కాగా బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే విష్ణుప్రియ, రీతూచౌదరి, తేస్టీ తేజ, కిరణ్‌గౌడ్‌లను పోలీసులు విచారించారు. శ్యామల, అజయ్ సన్నీ, సుప్రీత, సన్నీ సుధీర్‌లను విచారణ కోసం సంప్రదించగా వారి ఫోన్లు స్విచాఫ్ వచ్చినట్లు సమాచారం. అలాగే మరికొందరు ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ఇంకా అందుబాటులోకి రాలేదని తెలుస్తోంది. విచారణ భయంతో హర్షసాయి, ఇమ్రాన్, భయ్యా సన్నీయాదవ్‌లు పరారీలో ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్స్‌తో సినీనటులు, ఇన్‌ఫ్లూయెన్సర్లు భారీగా లబ్ధి పొందారని, అసలు వారికి ఏయే మార్గాల్లో డబ్బు వచ్చిందని పోలీసులు ఆరా తీస్తున్నారు.

## ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

మొదటిపేజీ తరువాయి..

శుక్రవారం నుంచి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఈ ఏడాది మొత్తం 11,547 పాఠశాలల నుంచి 5.09 లక్షల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరి కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,650 సెంటర్లు ఏర్పాటుచేశారు. 25 మంది విద్యార్థులకు ఒకరి చొప్పున 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా విద్యార్థులను పరీక్షలకు అనుమతించారు. విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. అధికారుల నిర్లక్ష్యంతో మెయిన్ పరీక్షల్లో కొన్నిసార్లు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈక్రమంలో పదోతరగతి పరీక్షలు ప్రారంభమైన తొలిరోజే అధికారుల నిర్లక్ష్యం బయటపడింది. ఎగ్జామ్‌సెంటర్ పరీక్ష రాయటానికి కూర్చున్న విద్యార్థులకు ఒక ప్రశ్నా పత్రానికి బదులు మరో ప్రశ్నాపత్రాన్ని ఇవ్వడంతో విద్యార్థులు షాక్‌కు గురయ్యారు. మంచిర్యాల జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా పదో తరగతి పరీక్షలు మొదలయ్యాయి. ఉదయం విద్యార్థులంతా పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష హాల్లో తమకు కేటాయించిన సీట్లలో కూర్చుకున్నారు. పరీక్షలు రాసేందుకు సిద్ధమయ్యాయి. అక్కడి ఇన్విజిలేటర్లు ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులకు ఇచ్చారు. అయితే ఆ ప్రశ్నాపత్రాన్ని చూసి విద్యార్థులంతా అవాక్కయ్యారు. ఏంటిది అంటూ ఒకింత భయాందోళనకు గురయ్యారు. ఒక ప్రశ్నాపత్రానికి బదులుగా మరో పేపర్‌ను అధికారులు పంపిణీ చేశారు. విద్యార్థులు దాన్ని గుర్తించి చెప్పడంతో అధికారులు హైరానా పడ్డారు. హడావుడిగా మరో పేపర్ తెప్పించడంతో దాదాపు రెండు గంటలు ఆలస్యంగా విద్యార్థులు పరీక్ష రాశారు. అయితే ప్రశ్నాపత్రం తారుమారైన విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లింది. దీంతో ప్రశ్నాపత్రాల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం, పరీక్ష ఆలస్యంపై కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఒక ప్రశ్నాపత్రం బదులు మరో పేపర్ రావడంతో వెంటనే విచారణ జరిపి నివేదిక అందించాల్సిందిగా డీఈవోకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల విషయంలో అధికారుల నిర్లక్ష్యం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



# అబద్ధాలతో పాలన సాగిస్తున్న రేవంత్ సర్కార్



మొదటిపేజీ తరువాయి..

రూ.2 లక్షల 91 వేల 159 కోట్లు అని గొప్పగా చెప్పుకున్నారు. ఇవి అవాస్తవిక అంచనాలని నేను ఆనాడే చెప్పాను. వారు కాదు పొమ్మన్నరు. రివైజ్డ్ ఎస్టిమేషన్‌లో రూ.27 వేల కోట్లు తక్కువ చేసి చూపారు. ముఖ్యమంత్రేమో రూ.60 నుంచి రూ.70 వేల కోట్లు తక్కువగా వస్తాయని స్వయంగా చెప్పారు. అంటే అంచనా అవాస్తవం అని తేలిపోయింది. ఈ కొటేషన్ ఎవరు చెప్పారోగానీ కాంగ్రెస్ కోసమే చెప్పారు. ఎన్నికలకు ముందు మార్పు పేరిట వాగ్దానాలు ఇచ్చారు. ఎన్నికలు అయ్యాక ఆ వాగ్దానాలనే ఏమార్చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో వడ్డీ లేని రుణాలకు సంబంధించి ఈరోజు వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేసింది లేదు. వడ్డీ లేని రుణాల పరిమితిని గత ప్రభుత్వంలో మేం ఇచ్చిన 5లక్షలకు మించి పెంచింది లేదు. ఇదే శాసనసభలో మేము అడిగిన ప్రశ్నకు సమాధానంగా 5లక్షల వరకే వడ్డీ అందుతుందని ప్రభుత్వమే స్పష్టంగా చెప్పింది. 5లక్షల వరకే వడ్డీ లేని రుణాలు అని మీరే అన్నరు. మళ్లీ మీరే తీసుకున్న మొత్తం రుణానికి వడ్డీ లేని రుణం అని ప్రచారం చేసుకుంటున్నరు. నేను భట్టి గారిని సూటిగా అడుగుతున్నా. మహిళా సంఘాలు తీసుకున్న మొత్తం రుణానికి వీఎల్ఆర్ వర్తిస్తుంది అనే ఉత్తర్వులు ఉంటే చూపండి. లేదా ఈ సభను తప్పుదోవ పట్టించినందుకు, మహిళా లోకాన్ని మోసం చేసిందనందుకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నా. ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తామన్న సంకల్పం ఏమైంది. రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా, రైతు బీమా ఇస్తామని చెప్పారు. ఇప్పుడు కౌలు రైతులను రైతులే చూసుకోవాలంటున్నారు. ఈసారి బడ్జెట్‌లో అసలు కౌలు రైతుల ప్రస్తావనే లేదు. మహిళా సంఘాలకు స్కూల్ యూనిఫామ్స్ కుట్టుకూలీ రూ.50 నుంచి రూ.75కు పెంచి ఇచ్చినట్లు చెప్పారు. రూ.75 కుట్టు కూలీ ఇచ్చిన మహిళా సంఘం పేరు చెప్పాలని లేకపోతే క్షమాపణ చెప్పాలి. ఇందిరమ్మ ఇండ్లకు నిధులు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ పాలనలో 4.5 లక్షల ఇండ్లు కాదు కాదా.. 4 ఇండ్లు కూడా కట్టలేదు. ఎస్సీ, ఎస్టీల ఇండ్లకు రూ.లక్ష అదనంగా కలిపి రూ.6 లక్షలు ఇస్తామన్నారు. ఈ సారి ప్రసంగంలో రూ.లక్ష మాయమైంది. దళిత, గిరిజనులను ప్రభుత్వం మో సం చేశారు. ఫసల్ బీమాకు రూపాయి ఇవ్వలేదని, ఫసల్ బీమా చేయట్లేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలండర్ అయింది. ట్రిపుల్ ఆర్ ఉత్తరభాగానికి మా ప్రభుత్వ హయాంలో అనుమతులు తెచ్చామన్నారు. భూసేకరణకు రూ.1,525 కోట్లు పెట్టామని గత బడ్జెట్‌లో చెప్పారు. ఏడాదైనా ఒక్క ఎకరా సేకరించలేదు, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఆరు పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తామని గత బడ్జెట్‌లో చెప్పారు, ఎన్ని ప్రాజెక్టులు పూర్తిచేసి.. ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారో చెప్పాలి. ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు, పంటలకు బోనస్ ఇస్తామని మోసం చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం, విద్యార్థులకు భరోసా కార్డు పేరుతో మోసం చేశారు. ఆదాయం పెంచి హామీలు నెరవేరుస్తామని ఎన్నికలకు ముందు చెప్పారు. కాంగ్రెస్ వైఫల్యం వల్ల రాష్ట్ర ఆదాయంపై ప్రభావం పడింది. రాష్ట్ర ఆదాయం క్షీణిస్తున్న సమయంలో ఏం చేయాలో భట్టి విక్రమార్క చెప్పాలి. ప్రభుత్వ వైఫల్యాలు సరిచేసుకోవాలి లేదా రేవంత్‌రెడ్డి ఫార్ములా ప్రకారం భూములు అమ్మాలి. ఎనుముల వారి పాలనలో ఎన్ని భూములు ఖతం పట్టిస్తారో తెలియదు. గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం చేయడం ద్వారా రూ.30 వేల కోట్లు రాబట్టాలని నిర్ణయించారు. టీజీఐఐసీ భూములు తాకట్టుపెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారు. హెచ్ఎండీఏ భూములు తాకట్టుపెట్టి రూ.20 వేల కోట్లు అప్పు తెస్తామని చెప్పారు. ఆ రోజు ఫార్మాసిటీకి మేము భూములు సేకరిస్తుంటే ఆ రోజు అక్కడ భట్టి విక్రమార్క, సీతక్క పాదయాత్ర చేసి భూములు ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. 15 నెలల్లోనే లక్షా 50వేల కోట్లు అప్పు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు, రాష్ట్రానికి ఏం మేలు చేసిందో చెప్పాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. అప్పులపై నాటి బీఆర్ఎస్ పార్టీని విమర్శించి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నదేమిటో అని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు శాసనమండలి ఆవరణలో వినూత్న నిరసన తెలిపారు. అప్పులు ఘనం.. అభివృద్ధి శూన్యం అంటూ ప్లకార్డులతో నిరసన వ్యక్తంచేశారు. అప్పులు ఆకాశంలో, అభివృద్ధి పాతాళంలో అంటూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. రూ. లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది మహిళలకు రూ.2500 ఇచ్చారని ప్రశ్నించారు. రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేసి ఎంతమంది వృద్ధులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారన్నారు. ఎంత మంది ఆడపిల్లలకు స్కూటీలు ఇచ్చారని, తులం బంగారం ఎంతమందికి ఇచ్చారని నినదించారు. 15 నెలల్లో రూ.1.58 లక్షల కోట్లు అప్పుచేసినా అభిమాత్రం సున్నా అని విమర్శించారు. అనంతరం మండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు రద్దు చేయడం ఖండిస్తున్నామన్నారు. సభలో ప్రజల సమస్యలు చర్చించడం లేదని, కేవలం బిల్లులు ప్రవేశపెట్టడం పాస్ చేయించుకోవడమే జరుగుతున్నదని మండిపడ్డారు. ప్రశ్నోత్తరాల వల్ల ప్రజల సమస్యలు సభ దృష్టికి వచ్చేవన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తూతూ మంత్రంగా సభను నడిపిస్తున్నరని, పనిగంటలు తగ్గించారన్నారు. సభలో చర్చించే అవకాశం లేకున్నా ప్రజా క్షేత్రంలో పోరాడుతామని స్పష్టం చేశారు. 15 నెలలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష 58 వేల కోట్ల అప్పు చేశామని చెబుతున్నారని, 9 ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం 4 లక్షల 17 వేల కోట్లు అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. రేవంత్ రెడ్డి 15 నెలల్లోనే లక్ష 58 వేల కోట్ల అప్పు చేశారని, పదే పదే ప్రజల్లో కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది సభను, ప్రజలను తప్పు పట్టించడమేనని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ప్రతి అప్పుకు కరెక్ట్ లెక్కలు ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పులు, ఖర్చులపై శ్వేతపత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై ఈ రోజు ప్రభుత్వం చేసిన అప్పులను ఎండగడుతామన్నారు.

# రోడ్లపై హరీష్‌రావు గొప్పలు

మొదటిపేజీ తరువాయి..

అన్ని నిధులను వాడారని దుయ్యబట్టారు. ఇదే సందర్భంలో స్పీకర్ ప్రసాదరావు జోక్యం చేసుకుని..వికారబాద్ జిల్లాలో రోడ్లులేక పిల్లలకు పెళ్లిళ్లు కావడం లేదని ముక్తసరిగా అన్నారు. ఈంతో హరీష్ రావుకు దిమ్మతిరిగినంత పనయ్యింది. రోడ్లపై మరోరోజు చర్చకు సిద్ధమని చెప్పి తప్పించుకున్నారు. అంతకుముందు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ...గ్రామీణ రోడ్లు, రాష్ట్ర రహదారులకు టోల్ విధించే ఆలోచన లేదని తెలిపారు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన 40 శాతం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పారు. వారికి ఆరు నెలలు లేదా మూడు నెలలకు చెల్లిస్తామన్నారు. ప్రతి గ్రామం నుంచి మండలానికి డబుల్ రోడ్లు వేయిస్తామని తెలిపారు. భారాస హయాంలో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్‌కే రోడ్లు వేశారని చెప్పారు. ఆ మూడు చోట్ల రోడ్లకు చివరికి సింగరేణి నిధులు కూడా వాడారని పేర్కొన్నారు. ఛాలెంజ్ చేస్తున్నా.. రాష్ట్రమంతా తిరిగి చూద్దామా అని హరీశ్‌రావుకు సవాల్ విసిరారు. కోమటిరెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భారాస హయాంలో ఆర్‌అండ్‌బీ పనుల గురించి లెక్కలు తీద్దామన్నారు. రోడ్ల గురించి ఒకరోజు ప్రత్యేకంగా చర్చిద్దామని హరీష్ చెప్పారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లతో అసెంబ్లీ దద్దరిల్లింది. బడ్జెట్ చర్చలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన విమర్శలపై అధికార పార్టీ సభ్యులు ఘాటుగా సమర్పించారు. సిఎం భాషపై హరీష్ రావు ప్రతి విమర్శలు చేశారు. దీంతో సభలో లేని నాయకుడిపై విమర్శలు చేయడం సరికాదని స్పీకర్ ప్రసాదరావు సూచించారు. ఒకానొక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం దారుణమని మంత్రి శ్రీధర్ బాబు ఎదురుదాడి చేశారు. బిఆర్ఎస్ హయాంలో తమకు కనీసం ఐదు నిముషాలు కూడా మాట్లాడనిచ్చేవారు కాదని, ఇప్పటికే హరీష్ రావు రెండుగంటలకు పైగా మాట్లాడారని అన్నారు. సభా నాయకుడిని పట్టుకొని అజ్ఞానం అని మాట్లాడడం సరికాదని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హితువు పలికారు. కాంగ్రెస్ వారికి బుద్ధిమాంద్యం ఉందని మాట్లాడడం సరికాదని, విజ్ఞులైతే స్పీకర్ చెప్పింది విని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌పై శాసన సభలో సాధారణ చర్చ సందర్భంగా హరీష్ రావుకు భట్టి కౌంటర్ ఇచ్చారు. 'సభాపతితో కూడా వాగ్వాదం చేయడం సరికాదు, మాకు బుద్ధి ఉందో మీకు ఉందో లెక్కలు వేసుకుని చెబుతాం, సభా నాయకుడు, ప్రభుత్వ పెద్దల గురించి సరైన భాష వాడాలని సూచించారు. బడ్జెట్ పరిధి దాటి అడ్డగోలుగా మాట్లాడడం సబబుకాదని భట్టి హెచ్చరించారు. ఇకపోతే అదేపనిగా కెసిఆర్‌ను విమర్శించడం మాని పాలనపై దృష్టి పెట్టాలని హరీష్ రావు అన్నారు. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4.22 లక్షల కోట్లు అని హరీశ్‌రావు



అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని పదే పదే చెప్పవద్దని.. భారాసపై కోపంతో అప్పుల లెక్క ఎక్కువ చేసి చూపొద్దని కోరారు. ఇది అవాస్తవిక బడ్జెట్.. గాలి మేడల బడ్జెట్ అని తీవ్రంగా విమర్శించారు.కృష్ణా నదీ జలాలపై ఈ బడ్జెట్‌లోనే చర్చ పెట్టాలి. మీ నిర్వాకం వల్ల ఈ ఏడాది 34 శాతం వాడాల్సిన నీళ్లలో.. 24 శాతమే వాడారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పంటలు ఎండుతున్నాయి. నీటిని రాబట్టడంలో ప్రభుత్వం ఎలా విఫలమైందో చర్చించాలి. తెలంగాణకు వరంగా ఉన్న సెక్షన్3ని భారాస సాధించింది. ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపించాలి. తెలంగాణకు న్యాయబద్ధమైన 575 టీ-ఎంసీలను రాబట్టాలని హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ అప్పు రూ.8.6 లక్షల కోట్లు-గా ఉందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. రోజుకు రూ.1700 కోట్లకుపైగా కాంగ్రెస్ సర్కారు అప్పు చేస్తోందని విమర్శించారు. బడ్జెట్‌పై శాసనసభలో చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిమిషానికి రూ.కోటికిపైగా కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తోంది. రాష్ట్రంలో ఒక్కో వ్యక్తిపై రుణభారం రూ.2.27 లక్షలుగా ఉంది. పెద్ద ఎత్తున రుణాలుంటే తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో చెప్పాలి. యూపీఏ కంటే ఎన్డీఏ హయాంలో ఆర్థిక సంఘం నిధులు పెరిగాయి. యూపీఏ హయాంలో రాష్ట్రాలకు కేంద్ర పన్నుల్లో 32 శాతం వాటా ఉండేది. అప్పుడు కేంద్ర పన్నుల్లో వాటా 2-3 శాతం కూడా పెంచలేదు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర పన్నుల్లో వాటా 10 శాతం పెంచి 42 శాతం చేశారు. పన్నుల్లో వాటా పెంచాక కూడా కేంద్రాన్ని విమర్శించడం సరికాదని ఆయన అన్నారు.

## ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో నోట్ల కట్టలు

మొదటిపేజీ తరువాయి..

రేపుతోంది. ఈ క్రమంలో ఆయనను బదిలీ చేయడంతో పాటు అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయించింది. అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది.

జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గత కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు- తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాల ని వారు కోరినట్లు- తెలుస్తోంది. జస్టిస్ వర్మ నివాసంలో మార్చి 14న అగ్నిప్రమాదం జరగగా అగ్నిమాపక దళాలు మంటలను ఆర్పారు. అదే సమయంలో వర్మ నివాసంలో భారీగా నడదును గుర్తించి, ఐటి అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే ప్రమాద సమయంలో వర్మ నగరంలో లేరు. ఈ క్రమంలో ఆరోపణలు రావడంతో కొలీజియం విచారణ చేపట్టింది. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలనే సూచనలు కూడా వచ్చాయి. ఆ దర్యాప్తు సుప్రీం కోర్టు తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత విచారణ కాదు. ఆ ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదికను కూడా సుప్రీం కోర్టు కొలీజియం కోరనుంది.. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సారథ్యంలోని కొలీజియం వెంటనే కార్యోన్ముఖమై తక్షణ సమావేశం నిర్వహించింది. జస్టిస్ వర్మను తొలుత పని చేసిన అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసే పక్రియకు కొలీజియం శ్రీకారం చుట్టినట్లు- తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడం కేవలం ఒక చర్య అని, కొలీజియం ఈ విషయమై మరింతగా క్రియాశీలం కావచ్చునని తెలుస్తోంది. దేశ రాజధానిలో జస్టిస్ వర్మ అధికార నివాసంలో నగదు కట్టలు కనిపించడానికి సంబంధించిన వివాదం గురించి, ఆ దరిమిలా కొలీజియం సంప్రదింపుల గురించి తొలుత ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తెలియజేసింది. కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించిన తదుపరి జస్టిస్ వర్మ ప్రతిపాదిత బదలీ చోటు చేసుకుంటుంది. కొలీజియం తన సిఫార్సును అధికారికంగా ఇంకా పంపవలసి ఉంది. జస్టిస్ వర్మ అధికార నివాసంలో మంటలను ఆర్పివేసేందుకు వెళ్లిన ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారుల కంట పడినట్లుగా పేర్కొంటున్న అధికారిక నగదు మొత్తం ఇంకా తెలియరావలసి ఉంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారరం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన ప్రస్తుతం అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు. కాగా, సీనియర్ న్యాయవాది ఒకరు బెంచ్ ముందు ఈ అంశం ప్రస్తావించినప్పుడు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ బాధ, దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు.

## హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

మొదటిపేజీ తరువాయి..

దుమారం రేపుతోంది. జాతీయ స్థాయి నేతలు సహా 48 మంది రాజకీయ నాయకులు ఇందులో బాధితులుగా ఉన్నారంటూ ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. దీనిపై శుక్రవారం కర్ణాటక అసెంబ్లీ దద్దరిల్లింది. సమావేశాల వేళ ప్రతిపక్ష భాజపా నేతలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. దాంతో సభా కార్యక్రమాలకు అడ్డుపడిన 18 మంది భాజపా ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రకారం.. వేటుకు గురైన సభ్యులు అసెంబ్లీ హాల్, లాబీ, గ్యాలరీలోకి ప్రవేశించకూడదు. వారు ఏ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనకూడదు. అసెంబ్లీ ఎజెండాలో వారి పేర్లతో ఎలాంటి అంశం లిస్ట్ కాకూడదు. ఈ సమయంలో వారికి రోజూవారీ భత్యాలు కూడా అందవు. ఇక సస్పెండైన ఎమ్మెల్యేలను మార్షల్స్ బలవంతంగా బయటకు తరలించారు. దీనిపై బిజెపి తీవ్రంగా స్పందించింది. విచారణ కోరితే సస్పెన్షన్ వేటు వేయడం, అదికూడా ఆరునెలలు వేయడం దారుణమన్నారు. సిద్దరామయ్య నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం నిజాలు దాస్తోందని విమర్శించారు. సంచలనంగా మారిన 'హనీ ట్రాప్' వ్యవహారాన్ని శుక్రవారం సభలో భాజపా నేతలు లేవనెత్తారు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభమైతే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకు పోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాం శమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు.

## 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు





**గద్వాల మార్చ్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):** శుక్రవారం నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు శుక్రవారం జిల్లా కేంద్రం లోని పరీక్షలు జరుగుతున్న విశ్వేశ్వరయ్య మెమోరియల్ హైస్కూల్ ,ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు.పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఎక్కడ కూడా ఏలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని,పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు.అలాగే పరీక్షా కేంద్రాలలోనికి సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని,దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు,ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు.ఎస్పి వెంట డి.ఎస్పి వై మోగిలయ్య ,పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ ఉన్నారు.

## శ్రీశైలంకు వెళ్ళే భక్తులకు అన్నదాన కార్యక్రమం

-గ్రామస్తులతో కలిసి ప్రారంభించిన బాసు హనుమంతు నాయుడు





**గద్వాల( ప్రజాజ్యోతి) మార్చ్ 21:**గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో దిగంబరస్వామి దేవస్థానం నందు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి పాదయాత్రగా వెళ్ళే కర్ణాటక భక్తులకు ముందుగా శివుని చిత్ర పటానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి ప్రారంభించిన గద్వాల జిల్లా బిఅర్ఎస్ పార్టీ నాయకుడు బాసు హనుమంతు నాయుడు భక్తులకు తనే స్వయంగా వడ్డించారు.బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ..దైవకృపతో భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషంగా ఉంది.భక్తులకు అన్నదానం ఏర్పాటుచేయడం ఆత్మసంతృప్తిని కలిగిస్తుందన్నారు. భక్తులు పాదయాత్ర ప్రశాంతంగా సాగాలని దేవుని కోరుకుంటున్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి




**అడ్డాకుల. మార్చి 21 (ప్రజా జ్యోతి)** అంగన్ వాడి, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం అడ్డాకుల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిణి ఆయేషాకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు, మాట్లాడుతూ వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఇన్సూరెన్స్, విఆర్ఎస్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, హైమావతి, శశికళ, పద్మ, లక్ష్మి, శ్యామల, ప్రవళిక, మంజుల, కృష్ణవేణి, రాధ, జ్యోతి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితునికి అప్పజెప్పిన ట్రాఫిక్ ఎస్ఐ

- ట్రాఫిక్ ఎస్ఐకి వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపిన బాధితుడు

**గద్వాల (ప్రజాజ్యోతి) మార్చ్ 21:**ధరూరు మండలం నెట్టెంపాడు గ్రామానికి చెందిన మెకానిక్ పరుష రాముడు మొబైల్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు పడిపోవడంతో అట్టి ఫోన్ ను ట్రాఫిక్ ఎస్ఐ పెట్రోలింగ్ చేస్తుండగా మొబైల్ ఫోన్ దొరకడంతో పూర్తి వివరాలు తెలుసుకొని బాధితుడు మెకానిక్ పరశురాముడుకు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మరియు వారి సిబ్బంది చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు కి మరియు వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు.



# భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్

డీఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి21:**నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్యానాయక్ తండాలో భార్యను హత్య చేసిన నిందితుడు భర్తను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి నల్లపు లింగయ్య శుక్రవారం మధ్యాహ్నం పత్రిక సమావేశం ఏర్పాటు చేసి నిందితుడి వివరాలు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పి నల్లపు లింగయ్య మాట్లాడుతూ... నారాయణపేట మండల, పరిధిలోనీ రెడ్య నాయక్ తాండలో నిన్న (తేది:20.03.2025) నాడు జరిగిన హత్యకు సంబంధించిన నిందితుడు వినోద్ నాయక్ తండ్రి శంకర్ నాయక్ వయస్సు 20 సం.లు నిందితుడి మేనమామ కూతురు అయిన శారు రాథోడ్ డి/ఓ లోక్య నాయక్ వయస్సు 20 సం.లు మిదితండకు చెందిన అమ్మాయితో దాదాపు రెండు నెలల క్రితం (21.01.2025) నాడు పెద్దలు వివాహం చేశారు, కానీ నిందితుడినికి శారు రాథోడ్ తో పెళ్లి ఇష్టం లేదు. తన తల్లి యొక్క అన్న కూతురు కనుక వద్దు అని ఎదురు చెప్పకుండా పెళ్లి చేసుకున్నాడు. అప్పడి నుండి ఇద్దరు దూరంగానే ఉంటున్నారు. కాని నిందితుడినికి వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని ఆలోచన మనసులో బలంగా ఉండెను. ఎలాగైనా శారు రాథోడ్ ని అడ్డు తొలగించుకోని వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని తేది:19.03.2025 నాడు రాత్రి అందాజ 0800 గంటల సమయంలో నిందితుడు తన భార్య శారురాథోడ్ తో ఎలాంటి కారణం లేకుండా గొడవ పెట్టుకొని, ఆమెను కొట్టినాడు.తర్వాత నిందుతుని తల్లిదండ్రులు వచ్చి ఎందుకు గొడవ పెట్టుకొని కొడ్డుతున్నావు అని అడుగాగ, నిందితుడు ఇంట్లో నుంచి బయటకి వెళ్ళిపోయాడు. తర్వాత అదే రోజు రాత్రి 1000 గం.. సమయంలో నిందుతుడు తిరిగి ఇంటికి వచ్చి, ఎలాగైనా తన భర్యను చంపాలనే ఉద్దేశ్యంతో తన భార్యతో మళ్ళి గొడవ పెట్టుకొని,ముందే వేసుకొన్న పథకం ప్రకారం ఆమె గొంతును తన రెండు చేతులతో గట్టిగ నొక్కగా ఊరిపి ఆడక కొద్ది సేపు తర్వాత ఆమె చనిపాయింది. ఇట్టి నేరం తన మిధకు రాకుండా ఆమె చనిపొయిన తరవాత చిరెతో వూరివేసుకోన్నట్లు నమ్మించడానికి మరియు ఎదో పురుగుల మందు తాగి మరణించింది అని నమ్మించడానికి ప్రయత్నం చేసినాడు కానీ అది కుదరక పోవడం తో అక్కడినుండి పారిపోయాడు నిందితుడు ఈరోజు నారాయణపేట పట్టణంలో బారంబవి దగ్గర ఉండగా అతని అదుపులోకి తీసుకొని మృతురాలిని చంపడానికి ఉపయోగించిన చీర ను స్వాధీనం చేసుకోనీ నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి లింగయ్య తెలిపారు.ఈ కేసు ఇన్వెస్టిగేషన్ ఇన్చార్జ్ ఆఫీసర్ మరికల్ సీఐ రాజేందర్ రెడ్డినీ, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లునీ, పోలీస్ సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

# ఆపరేటర్ నిర్లక్ష్యంతో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

- మఖ్తల్ సబ్ స్టేషన్ ముందు కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆందోళన

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి మార్చ్ 21 (ప్రజా జ్యోతి):** విద్యుత్ మరమ్మతు పనులు నిర్వహిస్తుండగా ఆకస్మాత్తుగా వైర్లలో విద్యుత్ సరఫరా కావడంతో రోజువారి కూలిగా పనిచేస్తున్న యువకుడు విద్యుత్ షాకుతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన శుక్రవారం ఉదయం కర్నె గ్రామ శివారులో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం చందాపూర్ గ్రామానికి చెందిన మహేష్ అనే యువకుడు కర్నె గ్రామ శివారులో విద్యుత్ మరమత్తులు చేస్తుండగా విద్యుత్ ఘాతుకానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మహేష్ అనే యువకుడు విద్యుత్ శాఖలో రోజువారీ కూలీగా పనిచేసేవాడు రోజు మాదిరిగానే ఎల్సి తీసుకొని విద్యుత్ వైర్ల మరమ్మత్తు పనులు చేస్తుండగా ఆకస్మాత్తుగా కరెంట్ సరఫరా కావడంతో అక్కడికక్కడే మృతి చెందగా విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో మహేష్ మృతి చెందాడని ఆరోపిస్తూ మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని మఖ్తల్ సబ్ స్టేషన్ లో విద్యుత్ పూర్తిగా నిలిపివేసి కుటుంబసభ్యులు,తోటి కార్మికులు చందపూర్ గ్రామ ప్రజలు సబ్ స్టేషన్ ఆవరణలో ఆందోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు మఖ్తల్ సబ్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. అయితే విద్యుత్ శాఖలో రోజువారి కూలిగా పనిచేస్తున్న మహేష్ అనే కార్మికుడు ఉదయం 10 గంటలకు విద్యుత్ షాక్ తో మృతి చెందితే గంటలు గడుస్తున్నా కూడా విద్యుత్ శాఖ అధికారుల్లో ఎలాంటి చలనం లేకపోవడంతో మృతిని కుటుంబసభ్యులు తోటి కార్మికులు గ్రామస్తులు మఖ్తల్ 132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రం వద్ద 167 జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఎల్సి తీసుకొని విద్యుత్ మరమ్మత్తు పనులు చేస్తున్న సమయంలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కర్ని సబ్ స్టేషన్ ఆపరేటర్ ఎల్సి రిటర్న్ చేయడంతో మహేష్ విద్యుత్ షాక్ గురై మృతి చెందాడని దీనికి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణంగా కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.



**కుటుంబ సభ్యుల ధర్నాతో కదిలిన విద్యుత్ అధికారులు**

కుటుంబ సభ్యులు గ్రామస్తులు మహేష్ మృతదేహంతో ధర్నా చేపట్టడంతో కదిలిన విద్యుత్ శాఖ అధికారులు డి.ఈ నరసింగ్ రావు, ఎడి జగన్, ఏఈ రామక్రిష్ణతో పాటు పలువురు అధికారులు మఖ్తల్ సబ్ స్టేషన్ వద్ద చేరుకొని మృతుని కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలకు సర్ది చెప్పి గ్రామ పెద్దల సమక్షంలో మృతుని కుటుంబసభ్యులను ఆర్థికంగా ఆదుకుంటామని, ఆపరేటర్ పై చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది.

## దగడపల్లి రైతులకు అన్యాయం: ఈఈకి వినతిపత్రం





**వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం (ప్రజా జ్యోతి) 21 మార్చి 2025** చిన్నంబావి మండలంలోని బిజెపి డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా సాగునీరు పెద్ద దగడ చెరువు నిండి దగడపల్లి గ్రామ రైతుల పట్టా భూములు 132 ఎకరాలు నీటిలో మునిగి పోతున్నాయి దాదాపుగా 25 సంవత్సరాల నీటి మునక ప్రతి సంవత్సరం దగడపల్లి రైతు నష్టపోతున్నాడు .ఒక ఎకరా దాదాపుగా 30 నుండి 40 వేల రూపాయల పంట నష్టపరిహారం ఇవ్వాలని దగడపల్లి రైతులు ఈరోజు పి. జె.పి ఎస్ ఈ పెబ్బేర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంజనేయులు డి ఈ. ఈ ఈ గార్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మాట్లాడుతూ దగడపల్లి గ్రామ రైతులు దాదాపుగా వందమంది పట్టా భూములు పెద్దదగడ చెరువులో మునిగిపోతున్నాయని ఈ చెరువు నుండి దగడపల్లి గ్రామ రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదు అన్నారు. గతంలో రైతులు తొలకరి వర్షాకాలంలో కొర్ర పంట మరియు వర్షపు నీటి మునక తేలిన తర్వాత రబ్బీసిజన్లో జొన్న పంటలు వేసుకొని సంవత్సరానికి రెండు పంటలు పండించేవారు జూరాల ప్రాజెక్టు ద్వారా వ్యవసాయ భూములకు సాగునీరు రావడం జరిగింది. నాలుగు డిస్ట్రిబ్యూటర్ల చివరి కాలవలను పెద్దగడ చెరువులో వదలడం మరియు అదనపు సాగునీరు చెరువులోకి చేరడం మూలంగా గత 25 సంవత్సరాల నుండి 132 ఎకరాలు దాదాపుగా పది నెలల పాటు నీళ్లు ఉంటున్నాయని పట్టా దారుల భూములు నీటిలో మునిగి నష్టం వాటిల్లుతుందని పలు మార్లు రెవెన్యూ అధికారులకు జూరాల అధికారులకు మొరపెట్టుకొని మాకు నష్టపరిహారం ఇవ్వండి మహాప్రభో అన్ని వేడుకున్న నేటి వరకు నష్టపరిహారం ఇవ్వలేదు .ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ యంత్రాంగం సంబంధిత పి .జె పీ.యంత్రాంగం తక్షణ స్పందించి ప్రతి ఎకరాకు 30 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని రైతులు రాజయ్య .లక్ష్మయ్య. కురుమయ్య .మురళీధర్. వెంకటస్వామి .బాలిశ్వరయ్య. తదితరులు మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# కస్టమర్ ఫిర్యాదు.. అధికారులు తనిఖీలు

- సంఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు హడావిడి
- వనపర్తి రిలయన్స్ స్మార్ట్ కు నోటీసులు ఇచ్చిన ఫుడ్ సేఫ్టీ, మున్సిపల్ అధికారులు
- కస్టమర్ ఫిర్యాదు చేసినంతవరకు తనిఖీలు నిర్వహించని అధికారులు





**వనపర్తి ప్రతినిధి, మార్చి 21(ప్రజా జ్యోతి ):** వనపర్తి నియోజకవర్గాల్లో కొన్ని హెూటల్స్ కార్పొరేట్ మాల్స్ యజమానులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి.వనపర్తిలోని పలు హెూటల్స్,బేకరీస్,మాల్స్ రెస్టారెంట్లలో పరిశుభ్రత లోపించింది.ఫ్రిజు లొపెట్టి తినుబండారాలలో విష పురుగులు ప్రత్యక్షమైన దృశ్యాలు వెలుగు చూస్తున్నాయి.ఇదిలా ఉండగా వనపర్తి లో జిల్లా ఏర్పాటు అయిన తర్వాత వనపర్తికి కొత్త కొత్త కార్పొరేటర్ మాల్స్ వచ్చాయి. మాల్స్ లో హెూటల్స్ లో యజమానులు నిల్వ ఉంచిన పదార్థాలను విక్రయిస్తున్నారు. తనిఖీలు చేయాల్సిన అధికారుల జాడే కనిపించడం లేదు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు ప్రత్యక్షమై ఫుడ్ శాంపిల్స్ ని సేకరించి హడావిడి చేసి నోటీసులు జారీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరుసటి రోజు వాటిని పట్టించుకోకపోవడం షరా మామూలు అయ్యింది.పలు ప్రాంతాల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీలు చేపడుతుంటే వనపర్తి జిల్లా, నియోజకవర్గాల్లో మాత్రం అధికారులు చలనం లేకుండా ఉన్నారని అపవాది మూట కట్టుకున్నారు.శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఒక కార్పొరేట్ రిలయన్స్ మాల్స్ లో ఫ్రిజ్లో నిల్వ ఉంచిన తినుబండారాలు ఫ్రూట్స్,కూరగాయలు,గుడ్లు, బ్రెడ్స్,పెరుగు,పాలు,స్నాక్స్, ఐటమ్స్ ఎక్స్పైరీ డేట్ అయిపోయి ఉన్నాయి.వినియోగదారుడు మాల్స్ వెళ్లి కొందామని ఫ్రిడ్జ్ ఓపెన్ చేసి చూస్తే అందులో దుర్వాసనతో ఉన్న బొద్దింకలు,పురుగులు ప్రత్యక్షమైనట్లు తెలిపారు.సిబ్బందిని అడిగితే ఇది మీకు ఎలాంటి సంబంధం లేదు.అంత పైనుంచి వస్తది వాళ్లే చూసుకుంటారు అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో అతను మున్సిపల్ కమిషనర్,ఫుడ్ ఇన్స్పెక్టర్,వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సమాచారం తెలిపారు.అధికారులు వచ్చి తనిఖీలు చేసి అక్కడ పురుగులు పడి దుర్వాసన ఫ్రిడ్జ్ ఐటమ్లను పారబోసి రిలయన్స్ స్మార్ట్ మాల్స్ పైన తగిన చర్యలు తీసుకుంటామని.. ఇంకా కొన్ని ఐటమ్స్ ని ల్యాబ్ కు పంపిస్తామన్నారు. రిపోర్టు వచ్చిన అనంతరం లైసెన్స్ క్యాన్సల్ చేసి మాల్ని సీజ్ చేస్తామని ఫుడ్ సేఫ్టీ అధికారిని నీలిమ విలేకరులకు తెలిపారు. అప్పటివరకు రిలయన్స్ స్మార్ట్ సెటర్లు మున్సిపల్ అధికారులతో మూసి వేయించి అక్కడినుండి వెళ్లిపోయారు. అక్కడే ఉన్న వినియోగదారులు అధికారులుకు పలు బేకరీలు హెూటల్స్ పైన ఫిర్యాదు చేశారు.దీంతో జనాలు రోగాల బారిన పడాల్సిందేనని పలువురు ఆరోపిస్తున్నారు.రెస్టారెంట్లలో కొన్ని రోజులుగా నిలువ ఉంచిన ఫుడ్ ను అందిస్తున్నారని ఆరోపణలు జోరందుకున్నాయి.ఇది ఇలా ఉండగా యాజమాన్యం మాత్రం ధనార్జన ధ్యేయంగా కార్పొరేట్ వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని కొనుగోలు చేసిన ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకున్న యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

**ఫుడ్ సేఫ్టీ అధికారుల జాడేది..**

వనపర్తి జిల్లా నియోజకవర్గంలో వందల సంఖ్యలో హెూటల్స్ బేకరీస్ రెస్టారెంట్లు ఉన్నాయని సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ అధికారులు విస్తృత తనిఖీలు చేస్తుంటే,వనపర్తి జిల్లా నియోజకవర్గాల్లో అందుకు విభిన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. తనిఖీలు చేపట్టాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు కార్యాలయానికి పరిమితం అవుతున్నారని ఆరోపణలు జోరందుకున్నాయి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు ప్రత్యక్షమై నామమాత్రపు తనిఖీలు నిర్వహించి శాంపుల్స్ ను సేకరించి హడావిడి చేస్తున్నారనే అపవాది మూటగట్టుకున్నారు. మరుసటి రోజు అటువైపు కన్నెత్తి చూడకుండా ఉండడం షర మామూలే అయిపోయింది. ఇదే అదను చూసుకుని కొన్ని హెూటల్స్ బేకరీలో మాల్స్ యజమానులు ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ కమిషనర్. సానిటరీ ఇన్స్పెక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి. ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్థానిక మాజీ కౌన్సిలర్స్ సతీష్ యాదవ్. ప్రేమ్ నాథ్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

• మరిపెడ మండల వ్యాప్తంగా 99శాతం హాజరు
• మరిపెడ ఎంఈవో అనితా దేవి




**మరిపెడ,మార్చి21(ప్రజాజ్యోతి)** : పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతవరణంలో ప్రారంభమైయ్యాయని, విద్యార్థులు ఉత్సాహంగా పరీక్ష రాశారని మరిపెడ ఎంఈవో అనితా దేవి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 5 సెంటర్లలో మొత్తం 846మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే గైరాజరు అయ్యారని, 99శాతం విద్యార్థులు తొలి పరీక్షలకు హాజరైనట్లు ఆమె స్పష్టం చేశారు. ఆ ఇద్దరు విద్యార్థులు కూడా అనారోగ్య కారణాలతో హాజరు కాలేకపోయారని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం, జిల్లా కలెక్టర్ సూచనలతో గత ఆరు మాసాల నుంచే విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో టెస్టులు కండక్ట్ చేసి.. వారిని ఫైనల్ పరీక్షలకు సన్నద్ధం చేశామన్నారు.పది విద్యార్థుల కోసం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,డీఈవో డా.ఏ రవీందర్ రెడ్డి ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు.విద్యార్థులు మిగతా పరీక్షలు కూడా ఉత్సాహంగా రాయాలని ఆకాంక్షించారు.

## అక్రమ అరెస్టులను ఆపాలి

◆ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య



**మరిపెడ,మార్చి21(ప్రజాజ్యోతి)** : కార్మిక సంఘాల నాయకుల అక్రమ అరెస్టులను ఆపాలని భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో కార్మిక సంఘాల నాయకులు దుండి వీరన్న, కొండ ఉప్పలయ్య, జినక సైదులు ను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన ఖండించారు. మార్చి 21న అసంఘటిత రంగ కార్మికుల మహాధర్నాకు హాజరు అయ్యేందుకు హైదరాబాద్ బయలుదేరిన భవన ఇతర నిర్మాణ కార్మికులను ఎక్కడి కక్కడ అక్రమ అరెస్టు లను ఖండిస్తూ నిరసనగా తమ మండల కేంద్రములో రేపు ధర్నాలు నిరసనలలు తెలియజేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందని ఉప్పలయ్య తెలిపారు.

**– కెవిపిఎస్ ఖండన**
**– జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**

కార్మిక హక్కులు సమస్యల కోసం చలో హైదరాబాద్ వెళుతున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని కులవ్యక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఖండించింది.శుక్రవారం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య నాయకులకు సంఘీభావం ప్రకటించారు.కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు వారికి చట్టాలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు కార్మిక సంఘాలు పోరాడుతాయని లచ్చయ్య స్పష్టం చేశారు.కార్మిక సంఘాలకు మద్దతుగా సామాజిక సంఘాలు అండగా ఉంటాయని తెలిపారు.

## నూకల శ్రీ రంగారెడ్డికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్ పరామర్శ

◆ నూకల శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి నివాళి



**మరిపెడ,మార్చి21(ప్రజాజ్యోతి)** : మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి కి పితృవియోగం కలిగింది. నూకల శ్రీ రంగారెడ్డి తండ్రి నూకల శ్రీనివాసరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని వారి స్వగృహంలో ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రు నాయక్ శుక్రవారం శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నూకల శ్రీ రంగారెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,లాయర్ మూడు బాలు చౌహాన్,గార్లపాటి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## జె.ఎం.జె ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ విద్యారంగంలో సువర్ణాధ్యాయం

• విద్యా విస్తరణ • ఇక నుండి ఈ స్కూల్‌లో 7వ తరగతి వరకు




**దేవరుప్పుల, మార్చి 21 (ప్రజాజ్యోతి):** విద్యా రంగంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జెఎంజె ప్రైవేట్ స్కూల్ విద్యా ప్రమాణాల్లో మరో మెట్టు ఎక్కింది. అత్యాధునిక బోధనా విధానాలు, విద్యార్థి అభివృద్ధికి అనుకూలమైన వాతావరణం, నూతన సాంకేతికత వినియోగంతో ఈ స్కూల్ ఎంతోమంది విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తోంది. పాఠశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయిలో మెరుగైన ర్యాంకులను సాధించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఆరోగ్య మాట్లాడుతూ.. మా ప్రధాన లక్ష్యం గుణాత్మక విద్య అందించడంతో పాటు విద్యార్థులకు నైతిక విలువలు, ఆచరణ సాధ్యం అయ్యే జ్ఞానం అందించడం అని తెలిపారు. విద్యార్థుల అఖండ అభివృద్ధికి మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. తల్లిదండ్రుల నుండి కూడా ఈ స్కూల్‌కు మంచి స్పందన లభిస్తోంది అన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభమైనట్లు స్కూల్ యాజమాన్యం తెలియజేసింది. విద్యారంగంలో నూతన ఒరవడిని కొనసాగిస్తున్న జెఎంజె ప్రైవేట్ స్కూల్ మరో కీలక ముందడుగు వేసింది. ఇప్పటి వరకు 5వ తరగతి వరకు మాత్రమే విద్యను అందిస్తున్న ఈ సంస్థ, విద్యార్థుల పెరుగుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచి 7వ తరగతి వరకు పొడిగించింది. స్కూల్ యాజమాన్యం ఈ విషయాన్ని ప్రకటిస్తూ.. తల్లిదండ్రుల అభ్యర్థన, విద్యార్థుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యా విస్తరణ చేశాం అని అన్నారు. నూతన తరగతులకు అనుగుణంగా విద్యా విధానం, సదుపాయాలు, బోధనా సిబ్బందిని మరింత మెరుగుపరిచాము అని పేర్కొన్నారు. గత విద్యార్థులు ప్రతిభ చాటటంతో ఈ స్కూల్‌పై నమ్మకం పెరిగిందని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, స్కూల్ యాజమాన్యం మరిన్ని నూతన విద్యా విధానాలను ప్రవేశపెట్టాలని నిర్ణయించుకుంది. కాగా కొత్త విద్యా సంవత్సరానికి నర్సరీ నుండి 7వ తరగతి వరకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. మరిన్ని వివరాల కోసం స్కూల్ కార్యాలయాన్ని సందర్శించాలని కోరారు.

# శ్రీ విశ్వావసు నామ సంవత్సరము

• త్రైత శకం (47)ను త్రైత సిద్ధాంతము తెలుగు యుగాది క్యాలెండర్ ఆవిష్కరణ
• ఎమ్మార్వో జగత్ సింగ్
• డిప్యూటీ తాసిల్దార్ బద్రు నాయక్..




**ఎల్కతుర్తి మార్చి 21 (ప్రజా జ్యోతి)** : ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో జగత్ సింగ్ డిప్యూటీ తాసిల్దార్ బద్రు నాయక్ చేతుల మీదుగా త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ (త్రైత శకం-47)లను ఆవిష్కరించారు. అనంతరం ఎల్కతుర్తి కమిటీ సదానిరంజన్ మాట్లాడుతూ. శ్రీ విశ్వావాసు నామ సంవత్సరము తెలుగు కాల చూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి జీవుడు మధ్యాత్మను తెలుసుకోవడం వలన పరమాత్మ లోనికి ఐక్యమై మోక్షం పొందుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కాల సూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయ సాంప్రదాయాల్లో ఉన్నటువంటి ఆత్మజ్ఞానం, తెలుగు పండగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారంతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరిచి స్వామివారు రచించడం జరిగిందన్నారు. ఎమ్మార్వో ఎంతో ఆసక్తిగా కాల సూచికలో విషయాలను అడిగి తెలుసుకుని తెలుగు భాష కనుమరుగైపోతున్నటువంటి సమయములో స్వచ్ఛమైన తెలుగు భాషలో ఈ కాలసూచికలో అందించిన స్వామివారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి కమిటీ, అధ్యక్షులు సదా నిరంజన్ సిద్ధాంతి, సభ్యులు శివ నారాయణ సింగ్, శ్రీరామోజు సతీష్ చారి, రాకేష్, వెంకట్, రాణి, రేవతి, స్రవంతి, కల్పన, క్షేత్రజ్ఞ,ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీ

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేరెడి సురేందర్



**గూడూరు, ప్రజా జ్యోతి మార్చి 21** : గూడూరు మండల పరిధిలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేరెడి సురేందర్ మాట్లాడుతూ గూడూరు మండలం 39 గ్రామ పంచాయతీలకు అంతర్గత రోడ్లు అభివృది కోసం నరేంద్రమోడీ కేంద్ర ప్రభుత్వం ద్వారా మహాత్మాగాంధి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రెండు కోట్ల యాభై లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది స్థానిక కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక్క రూపాయి నిధులు తేలేకపాయిన సీసీ రోడ్డు శంకుస్థాపనలలో నాయకులు పోటీపడుతూ టెంకాయలు కొడుతున్నారని అన్నారు. రాష్ట్ర బడ్జెట్ కేవలం అంకెల గారడీ తప్ప తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీ లేదు అని అన్నారు. బీసీ బిల్లులకు బీజేపీ సంపూర్ణ మద్దతు తెల్పిందని కానీ బీసీ బిల్లుపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ పరమైన విధానాలతో ముందుకు పోవడం లేదని అన్నారు. బీసీలను మరోసారి మోసం చేసే కుట్ర ఉందని అన్నారు. గ్రామాల్లో పాలన పడిక వేసిందని.. కాంగ్రెస్ నాయకులలో ఉప్పరు షర్వాణి అందరు పర్షణి అన్నట్లుగా ఉంది అని స్వయంగా నిండు సభలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పుకున్నారని అన్నారు రైతులకు బోనస్ పడతాయని ఇంకా ఎదురు చూస్తూనే ఉన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకునే నాథుడే లేరు అని బోరుమంటునారు. ఇప్పటికైన ప్రభుత్వం ఇచ్చిన హామినలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుండా బోయిన్న మల్లేష్ యాదవ్ .చెల్పూరి శ్రీ శైలం. బత్తుల లక్ష్మణ్.కోరే అనిల్.పాండవుల మల్లయ్య.చెల్పూరి రాజు.బురుగూ సాయికుమార్.యశ్వంత్ .దేవుసింగ్. తది తరులు పాల్గొన్నారు.

# 'భవిత'తో అంగవైకల్యం దూరం

• ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సతో సాధారణ స్థితికి కాలు,చేయి
• 9 ఏళ్లలో 50శాతం కోలుకున్న లక్ష్మణ్
• ఆర్థికంగా లేని దివ్యంగులకు వరం




**మరిపెడ, మార్చి 21 (ప్రజాజ్యోతి)** : పుట్టు అంగవైకల్యం, మానసిక వైకల్యం, శారీరక వైకల్యంతో బాధ పడే పేదలకు భవిత మండల వనరుల కేంద్రం సాధారణ జీవితానికి భరోసా కల్పింస్తోంది. పుట్టుకతో కంజెనిటల్ డిసార్డర్ బారిన పడి 20 ఏళ్లుగా ఒక కాలు, ఒక చేయి సరిగా లేని యువకుడు 9ఏళ్లలో 50శాతం కోలుకున్నాడు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాబోజిగూడెం గ్రామానికి చెందిన మిడతపల్లి లక్ష్మణ్ పుట్టు దివ్యంగుడు. తల్లి వీరన్న తాపీ మేస్త్రీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో 2014 వరకు ఎన్ని ఆస్పత్రుల్లో చూపించినా ఫలితం లేకపోయింది. 2014లో మండల విద్యా వనరుల కేంద్రంలో ఎన్ రోల్ చేసుకోగా తిరుపతికి చెందిన బర్డ్స్ ఆస్పత్రి వారు బాలుడిని పరిశీలించి 2016లో ఆర్థోపెడిక్ చికిత్స చేయటంప్రారంభించారు. 2016లో కాళ్లకు, 2025 జనవరిలో చేతికి శస్త్ర చికిత్స చేశారు. దీంతో అప్పటి వరకు కర్ర సాయంతో నడిచే లక్ష్మన్ నేడు ఏ సాయం లేకుండా తన కాళ్లపై నడుస్తూ చేతులతో పని చేసుకుంటున్నాడు. మరో 5నెలల పాటు ఫిజియోథెరపి క్రమం తప్పకుండా చేయిస్తే పూర్తి స్థాయిలో కోలుకుంటారని ఆస్పత్రి రిఫరర్ షేక్ నిషాన్ తెలిపారు. గతంలో ఈ ప్రాంతలో సుమారు 20మంది వరకు చికిత్స చేశామని,వారు 100శాతం కోలుకుని సాధారణ జివితాన్ని గడుపుతున్నారన్నారు. తాజాగా మరిపెడలో6 శస్త్ర చికిత్సలు చేయగా అందరి ఈ డిసార్డర్ నుంచి కోలుకున్నారన్నారు. నిరుపేదలు అంగవైకల్యానికి,మనో వైకల్యానికి, శారీరక వైకల్యానికి గురైనా ఒక్కరూపాయి ఖర్చు లేకుండా వారికి నయం చికిత్స అందిస్తున్నారు. సమస్య కలిగిన ప్రజలు ప్రభుత్వ భవిత వనరుల కేంద్రంలో నమోదు చేసుకోవాలని,లేదా ఆయా పాఠశాలల నుంచి 9390490340 నంబరును సంప్రదించాలని ఎంఈవో తెలిపారు.

## గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ కార్మిక సంఘాల విలీన సభను జయప్రదం చేయండి



**కొత్తగూడ మార్చి 21 ప్రజా జ్యోతి** : గుగ్గిళ్ళ వెంకన్న, ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల మరియు మున్సిపల్ కార్మికుల రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో కొత్తగూడ గంగారం మండలాలకు సంబంధించిన తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మికుల ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుగ్గిళ్ళ వెంకన్న తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం కొంత నిర్లక్ష్యాన్ని వహిస్తూ వారికి రావలసిన బెనిఫిట్స్ను అందించడంలో జాప్యం చేస్తుందని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం రెండు కార్మిక సంఘాలు విలీనం కావడం జరుగుతుందని వారు అన్నారు.

తేదీ:27/3/2025 రోజున నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు ఆదర్శ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం, మరియు ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సంఘాల విలీన సభను గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ కార్మిక సంఘం నాయకులు ఐ ఎఫ్ టు ఏరియా నాయకులు పసునూరి రాజమల్లు, ఐలబోయిన నరేష్, బానోత్ మోహన్, వెంకన్న, గట్టి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు,

# పది" పరీక్ష..తొలిరోజు ప్రశాంతం



మంగపేట మార్చి 21 ప్రజాజ్యోతి: మండలంలో పదో తరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా ముగిశాయి. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12.30 వరకు జరిగాయి. మండలంలోని రాజుపేట, మంగపేట, కమలాపురం జెడ్పిహెచ్ఎస్ సెంటర్ మండల విద్యాశాఖ అధికారిని పోదెం మేనక పరీక్ష నిర్వహణను పర్యవేక్షించారు. మండలంలోని మూడు సెంటర్లలో 379 మంది విద్యార్థులకు గాను 379 మంది హాజరై 100% హాజరు శాతం అయ్యారని ఎంఈఓ పోదెం మేనక తెలిపారు. మొదటి రోజు ఎలాంటి మాస్ కాపియింగ్ జరగకుండా స్థానిక ఎస్సై టి.వి.ఆర్ సూరి అధ్వర్యంలో పరీక్ష సెంటర్ల వద్ద 144 సెక్షన్ విధించి పటిష్ట భద్రతను ఏర్పాటు చేశారు.

## విద్యార్థులే ఉపాధ్యాయుల వేల



**చెన్నారావుపేట మార్చి 21( ప్రజాజ్యోతి)** : చెన్నారావుపేట మండలంలోని ఉప్పరపల్లి ఎం పి పి ఎస్ పాఠశాలలో పిల్లల ఆకాంక్షకు తగ్గట్టుగా స్వయం పరిపాలనదినోత్సవంజరుపుకోవడం జరిగింది. ఐదవ తరగతి పిల్లలు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించడం జరిగినది తద్వారా విద్యా బోధన చేయాలంటే ఎంత మరియు విద్యార్థులను సమన్వయ పరచాలంటే ఎంత కష్టంగా ఉంటుందో వారి మాటల్లో తెలియజేసి, వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరుపాటి సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయులు మంచాల రమేష్, వేద ప్రకాష్, ఓం ప్రకాష్, సంధ్య, కొమురయ్య మరియు యాక్టింగ్ హెడ్మాస్టర్ గా రాళ్ల బండి. స్నేహిత,ఉపాధ్యాయులుగా సహస్ర, అక్షయ, పోగుల తరుణ్ తేజ్, సాత్విక్, సంతోష్ మరియు కందుకూరి సంతోష్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి



**చెన్నారావుపేట మార్చి. 21( ప్రజా జ్యోతి)** : నర్సంపేట నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి నర్సంపేట నియోజకవర్గ నాయకులు మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి అన్నారు.వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ల కార్పొరేషన్ల ద్వారా రూ" 6వేల కోట్ల తో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని తీసుకురావడం హర్షనీయమని వెల్లడించారు. ఈ పథకం ద్వారా దాదాపు 5 లక్షల మందికి ఒక్కొక్కరికి మూడు నుండి నాలుగు లక్షల స్వయం ఉపాధి కోసం ఆర్థిక సాహాయం అందిస్తుందన్నారు.ఇందుకుగాను మార్చి 15 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుంది అన్ని ఈ అవకాశాన్ని యువత వినియోగించుకొవాలని, ఒకరోజే మూడు ఘనతలు అనగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పిస్తూ బిల్లు, యువతకు స్వయం ఉపాధి కల్పించే రాజీవ్ యువ వికాసం పథకం అమలుపరిచిన ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా జాటోత్ ఠాను నాయక్ 76వ వర్ధంతి

• తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్)



**మరిపెడ, మార్చి 21 (ప్రజాజ్యోతి)** : తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని గుండెపుడి తండాలో కామ్రేడ్ జాటోత్ ఠాను నాయక్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గిరిజన సంఘం మండల నాయకులు బానొత్ రాజేష్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. నేటి యువత ఠాను నాయక్ స్ఫూర్తితో ఉద్యమాలలో పాల్గొని గిరిజనుల హక్కుల కోసం,ప్రజా వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, భూస్వాములు, పెత్తందారుల దౌర్జన్యాలు, ఆగడాలకువ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి భూస్వాములు దొరలకు గడగడలాడించిన పోరాట యోధుడు ఠాను నాయక్ అని అన్నారు.విసునూరు రామచంద్రారెడ్డి గుండాలను,నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాటం చేసిన గిరిజన ముద్దుబిడ్డ ఠాను నాయక్ అని కొనియాడారు.ఠాను నాయక్ స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు డి.రమేష్ నాయక్,జి.శంకర్ నాయక్,బి.రాజ కుమార్,పి.బసు,బి.అశోక్,పి.రవి తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి దంపతులు

• టీటీడీ తరహాలో వైటిడి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి
–ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట/మార్చి21/ప్రజాజ్యోతి** : నేడు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడం జరిగినది. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికి అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి దర్శనానంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ టీటీడీ తరహాలో వైటిడి ఏర్పాటు చేయడం ప్రత్యేక నిధులు ప్రత్యేక పాలక మండలి ద్వారా దేవాలయ అభివృద్ధితోపాటు తెలంగాణ రాష్ట్రం తో పాటు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల లోని భక్తులు ప్రజలందరూ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుని రాబోయే రోజుల్లో దేశ ప్రజలను ఆకర్షించే స్థాయిలో యాదాద్రి ఉంటుందని ఆ దిశగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు.నర్సంపేట నియోజకవర్గ తో పాటు తెలంగాణ రాష్ట్రం ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని,ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పారిశుధ్య కార్మికులకు టోపీలు పంపిణీ




**నర్సంపేట/మార్చి21/ప్రజాజ్యోతి** : పురపాలకసంఘం నర్సంపేట యందు శానిటేషన్ సిబ్బందికి వేసవి కాలంలో వడదెబ్బ తాకకుండా ఉచితంగా టోపీలను రక్షా హస్పిటల్ డాక్టర్ కావటి విజయ్, డాక్టర్ దివ్య చంద్ర దంపతులు పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చెత్తాచెదారం, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమన్నారు.ఇట్టి కార్యక్రమములో శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, మునిసిపల్ అధికారులు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటిరోజు ప్రశాంతంగా పదవ తరగతి వార్షిక పరీక్ష

తుంగతుర్తి, మార్చి 21,(ప్రజా జ్యోతి)
మండలంలో శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిసినట్లు మండల విద్యాధికారి బోయిని లింగయ్య తెలిపారు. మండలంలోని 3 పరీక్ష కేంద్రాల్లో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ





సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు. మొత్తం 660 మంది విద్యార్థులకు గాను 659 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని పేర్కొన్నారు. ఆర్ పి ఆర్ పి బాలికల గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థి మొదటి రోజు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. తహసిల్దార్ దయానంద్, ఫ్లయింగ్ స్క్వాడ్ లు సలీం షరీఫ్, ఎం శ్రీధర్ మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించారు.పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలి వేంద్రం ఏర్పాటు

**ప్రారంభించిన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్**

ఆత్మకూర్ ఎం మార్చ్ 21(ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు వేసవికాలం దృష్టి లో ఉంచుకొని 10 వ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థులకు మరియు ప్రజలకు దాహం తీర్చడం కోసం చలి వేంద్రాన్ని కేహెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెఎస్





పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది. దీన్ని గాను మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ స్థానిక తాజా మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి ప్రారంబించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరె భిక్షపతి, మోత్కూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కోరె వెంకన్న,కోరటికల్ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్, బీఆరెస్స్ మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి అజిమొద్దిన్,గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కొండపల్లి అబ్బసాయిలు, బీఆరెస్స్ పట్టణ అధ్యక్షులు గడ్డం సతీష్ గౌడ్,నాతి స్వామి గౌడ్,ఎలిమినేటి ఎలెందర్,రంగ సత్యనారాయణ,గరిదాసు లింగయ్య, మజ్జిగ రాంబాబు,సామ శ్రీనివాస్ రెడ్డి,నాతి చంద్రయ్య, బీఆరెస్స్ మండల సెక్రటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, పాశం శేఖర్,కురెళ్ళ వినయ్ కుమార్,పంజాల రాజు,గట్టు విశాల్,కురెళ్ళ మణి కుమార్,మాద నరేష్,లోడి ప్రదిప్,ఎలగందుల సాయి కుమార్,నాతి బిక్షపతి,బోడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పది పరీక్షలు

గరిడేపల్లి,మార్చి 21(ప్రజా జ్యోతి):
మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైనట్లు ఎంఈఓ ఛత్రు నాయక్ తెలిపారు.శుక్రవారం నుండి ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయని,ఉ





దయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహిస్తామన్నారు.ఈ ఏడాది మొత్తం 8 పాఠశాల నుంచి 235 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు.వీరి కోసం మండల వ్యాప్తంగా రెండు సెంటర్లో ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్ లు,ఇద్దరు సెట్టింగ్ స్క్వాడ్ లు,ఇద్దరు చీప్ సూపరెండెంట్స్,ఇద్దరు డిపార్ట్మెంట్ ఆఫీసర్ లు ఇన్విజిలేటర్లు 13 మంది,పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు పర్యవేక్షించారు.పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష హాలులోకి అనుమతించారు. స్పెషల్ ఆఫీసర్,ఎమ్మార్వో,డిప్యూటీ ఎమ్మార్వో,ఎస్ఐ,ఎంపీడీవో పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి మొదటి రోజు పరీక్షలు

ఆలేరు, మార్చి 21(ప్రజాజ్యోతి):
ఆలేరు మండలంలో పదవ తరగతి పరీక్షలు ఈ రోజు ప్రశాంతంగా జరిగాయి. మొదటి రోజు జరిగిన తెలుగు పరీక్షకు మొత్తం 585 మంది విద్యార్థులకు గాను 584 మంది హాజరయ్యారు(99.8శాతం)
ఆలేరు పట్టణంలోని మూడు పరీక్ష కేంద్రాలలో జడ్పీ హై స్కూల్ లో 200 మందికి 200, జే ఎం జె లో 185 మందికి 184, శ్రీ రామకృష్ణ విద్యాలయంలో 199 మందికి 199 మంది హాజరయ్యారు. నేడు ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు నాగవర్ధన్ రెడ్డి మూడు సెంటర్లను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.పరీక్షల నిర్వహణను మండల విద్యాధికారి శ్రీమతి ఎర్ర లక్ష్మీ పర్యవేక్షించారు.

# సుర్రుమంటున్న సూర్యుడు..

**- పెరిగిన ఎండ తీవ్రత**
**-రాబోయే రెండు రోజులు మరింత పెరిగే అవకాశం**
**-జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు**
**-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తం**

నిడమనూరు,మార్చి21(ప్రజాజ్యోతి)
భానుడు భగ్గుమంటున్నాడు. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు వచ్చాయి. ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గుతోంది. దీంతో వేడి తీవ్రత పెరుగుతోంది. మార్చి మూడో వారంలోనే జిల్లాలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరువగా నమోదవుతున్నాయి. సాధారణం కన్నా నాలుగైదు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతున్నాయి. దీంతో ఉదయం 9–10 గంటల నుంచే సూర్యుడు సుర్రమంటున్నాడు. దీంతో రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మధ్యాహ్నం వరకు ఎండ వేడి పెరగడంతో అత్యవసర పనులు ఉన్నవారు మాత్రమే బయటకు వస్తు న్నారు. తలకు ఎండ తగలకుండా తగిన జాగ్రత్తలను తీసుకున్నా, పెరిగిన ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. రాబోయే రెండు రోజులు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేప థ్యంలో వృద్ధులు, చిన్నపిల్లలు ఎండ వేడిని తట్టు కునే శక్తి తక్కువగా ఉంటుంది. వేసవిలో వచ్చే జలుబు, పలు రకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మరోవైపుపెరిగిన ఉష్ణోగ్రతలతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. అన్ని ప్రభుత్వ ఆస్పత్రులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేశారు.

### -వడదెబ్బతో జాగ్రత్త..

ఎండలు పెరగడంతో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించుకోలేని స్థితికి చేరితే, శరీరంలోని ఎలక్ట్రోలైట్స్, మినరల్స్, నీటి శాతం తగ్గి(డీహైడ్రేషన్) సత్తువలేని స్థితికి చేరటం వల్లన వడదెబ్బ వస్తుంది. దీంతో గుండె వేగంగా కొట్టుకోవడం, కండరాలు గట్టిపడడం, చర్మం ఎర్రగా మారటం, వామిటింగ్ సూచనలు ఉండటం, వాంతి చేసుకోవడం, మూర్ఛ రావడం, తలనొప్పి, కోమాలోకి వెళ్లడం వంటి లక్షణాలు వడదెబ్బలో కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు. వడదెబ్బ సోకిన వారికి వైద్యుల సలహాతో మందులను వాడడం, రోజుకు 10 నుంచి 15 గ్లాసుల నీరు తాగాలంటున్నారు. పండ్లు, నిమ్మ రసం, మజ్జిగ, కొబ్బరి నీరు, చెరుకు రసం ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు. తెల్లరంగు బట్టలు ధరించడం, బయటకు ఎండలో వెళ్లేవారు గొడుగు వాడటం, నల్ల కళ్లద్దాలు ధరించి, మసాలాలు, కారం,



నూనెలు, ఫాస్ట్ ఫుడ్, మత్తుపానీయాలకు దూరంగా ఉండాలి.

### -చిన్నారులు జాగ్రత్తగా ఉండాలి..

వేసవి కాలం ప్రారంభం కావడంతో చిన్నారులను ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండలో వెళ్లకుండా చూడాలి. కాటన్ దుస్తులు ధరించేలా చూడాలి. ఎండకు వెళితే తలకు రుమాలు కట్టుకుని, టోపీ పెట్టుకోవాలి. శరీర ఉష్ణోగ్రత పెరిగి జ్వరం రావడం, వాంతులు, విరేచనాలతో శరీరం శక్తిని కోల్పోతుంది. అత్యవసరం అనిపిస్తే వైద్యుడిని సంప్రదించాలి. వేడి కారణంగా చెమట శరీరం నుంచి వెళ్లడంతో సోడియం, పొటాషియం. ఎలక్ట్రోపాడర్ లేదా ఉప్పు, చెక్కర కలిపిన నీటినిబాగా తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఎక్క డపడితే అక్కడి నీరు తాగడం వల్ల, అతిసార వ్యాధి ప్రబలే ప్రమాదం ఉంది. ఫాస్టుఫుడ్ సెంటర్లలో తినడం, ఐస్క్రీంలు, కుల్ఫీలు కలుషిత నీటితో త యారు చేసే అవకాశం ఉన్నందున వాటిని పిల్లలకు తినిపించక పోవడమే మంచిది.

### -వృద్ధుల్లో సమస్యలు

వృద్ధుల్లో దీర్ఘకాలిక వ్యాధుల ప్రభావంతో పాటు, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. ఎండ వేడిని తట్టుకోలేరు. శరీరం డీహైడ్రే షన్కు గురైతే దీర్ఘకాలిక వ్యాధులపై మరింత ప్రభావం చూపేందుకు అవకాశం ఉంది. వేడిని తట్టుకునేందుకు శరీరానికి తగినంత నీరు అవసరం కాబట్టి, నీరు బాగా తాగడం తోపాటు, కొబ్బరి బోండాం, మజ్జిగ, నిమ్మరసం ఎక్కువగా తీసుకోవాలి. ఇంట్లో ఉండే గదిని చల్లగా ఉంచేలా చూడాలి. సౌకర్యంగా ఉండే కాటన్ దుస్తులను ధరించి, శరీర ఉష్ణోగ్రతలు పెరిగితే వెంటనే వైద్యుడిని



సంప్రదించాలి. వృద్ధుల్లో వేడిని తట్టుకునే స్థాయి తక్కువ కావడం వల్ల గుండె సంబంధిత సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది. చెమట అధికంగా రావడంతో అలసటకు గురై, అనారోగ్యం భారీన పడే ప్రమాదం ఉంది.

**-మందులు సిద్ధంగా ఉంచాం**
**-డాక్టర్ అరవింద్, నిడమనూరు మండల వైద్యాధికారి**

ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా పిల్లలు, వృ ద్ధులు, గర్భిణులు ఎండకు వెళ్లక పోవడం మంచిది. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇంట్లోనే ఉండాలి. అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో, సబ్ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరిపడా అందుబాటులో ఉంచాం. సెలైన్ బాటిళ్లతోపాటు, అత్యవసరమైన మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆస్పత్రులతోపాటు, పనిప్రదేశాల్లోనూ అందుబాటులో ఉండేలా చర్యలను తీసుకున్నాం.

## ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి తొలి రోజు పరీక్ష

మొత్తం 2343 మందికి 2339 మంది హాజరు నలుగురే గైర్హాజరు
మొత్తం 99.82 శాతం విద్యార్థులు హాజరు
పరీక్షా కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు నిర్వహించిన పోలీసులు

కోదాడ టౌన్ ,మార్చి 21 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలో 10వ తరగతి తొలి రోజు పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొత్తం 11 సెంటర్లలో 2343 మందికి గాను



2339 మంది హాజరైనట్లు కేవలం నలుగురే గైర్హాజరైనట్లు తెలిపారు. సెంటర్లవారీగా తేజ స్కూల్ 153 మందికి 153 మంది హాజరు, బాలుర ఉన్నత పాఠశాల 234 మందికి 234 మంది హాజరు, శ్రీ చైతన్య శ్రీనగర్ కాలనీ 198 మంది కి 198 మంది సైదయ్య స్కూల్ 231 మందికి 230 మంది, సిటీ సెంట్రల్ 227 మందికి 227, కే టి ఎస్ 240 మందికి 240 మంది, సీసీ రెడ్డి 239 మందికి 239 మంది, ఎస్ఆర్ఎం స్కూల్ 167 మందికి 166 మంది జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ 239 మందికి 238 మంది శ్రీ వైష్ణవి స్కూల్ 240 మందికి 240 మంది హాజరైనట్లు తెలిపారు మొత్తం మీద 99.82 శాతం విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. కోదాడ టాలెంట్ స్కూల్ (కే టి ఎస్) పరీక్ష



కేంద్రం అడ్రస్సు తప్పుగా ముద్రి%శీ%చబడినప్పటికీ విద్యార్థులందరికీ సరైన అవగాహన కల్పించడంతో ఆ సెంటర్లో 100% విద్యార్థులు హాజరయ్యారు. ప్రతి సెంటర్లో సెట్టింగ్స్ స్క్వాడ్లను నియమించరన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే వజ్రాయుధం:కల్లూరి మల్లేశం

ఆలేరు, మార్చి 21(ప్రజాజ్యోతి):
ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల ఓటరు చైతన్యంపై కళారూపాలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ లు మాట్లాడుతూ, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే వజ్రాయుధం అని, ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
నేటి రాజకీయ పరిస్థితుల్లో ఓటును కొనుగోలు చేసే సంస్కృతి పెరిగిపోయిందని, డబ్బు, మద్యం, తాయిలాలతో ప్రజలను ఆకర్షించే రాజకీయ నాయకులను ఓడించి, ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని వారు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలను మరిచి, పాలకులు ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతూ నిత్యావసర ధరలను పెంచుతున్నారని విమర్శించారు. ప్రజలు స్వతంత్రంగా, ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేసి మంచి నాయకులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా టీమ్ 15 రోజులపాటు కళారూపాలు ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం పెంచే కార్యక్రమాలు చేపట్టినందుకు నేతలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య, శాఖ కార్యదర్శి కారే రాజు, శర్బనాపురం మాజీ సర్పంచులు సైదాపురం నరసయ్య, సూదగాని నరసమ్మ, సీనియర్ నాయకులు బుగ్గ ఎర్రయ్య, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, బద్దం ముత్తిరెడ్డి, సూదగాని మల్లేష్, బుగ్గ నరసయ్య, గడ్డమీద యాదగిరి, రామచర్ల సిద్ధులు, అంగడి యాదగిరి, అంగడి శీను, సైదాపురం బాబు, క్రాంతి, ధనుష్, పిఎన్ఎం కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగకు మాదిగ జాతి రుణపడి ఉంటుంది: గుడెపు మధు మాదిగ

ఆలేరు, మార్చి 21(ప్రజాజ్యోతి):
తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ ఆధ్వర్యంలో ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం మహా జననేత, వర్గీకరణ సాధకుడు, 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు గుడెపు మధు మాదిగ పాల్గొని మాట్లాడుతూ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేసిన ఫలితంగానే ఈ రోజు మాదిగ జాతికి న్యాయం జరుగుతోందని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం గర్వించదగిన విషయమని ఆయన అన్నారు. ఈ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరులకు జాతి ఎప్పటికీ రుణపడి ఉంటుంది అని, గత 30 ఏళ్లుగా ఉద్యమానికి మద్దతుగా నిలిచిన ప్రజలకు, వ్యాపారవేత్తలకు, రాజకీయ నాయకులకు, మానవతావాదులకు, మీడియా పెద్దలకు, సామాజిక వాదులకు మాదిగ దండోరా తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు గంధమల్ల యాదగిరి, సుక్క రామస్వామి, సుక్క సుధాకర్, సుక్క రాజు, కోణాపురం నాగరాజు, కోణాపురం యాదగిరి, కందుల బాబు, కందుల రామచందర్, కనుక రాజు, ముద్దేపాక బాబు, గడిపే పరుషరాములు, గంధమల్ల వివేక్, రాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.




## కోదాడలో ఘనంగా నాభి శిలా బొడ్రాయి ఏడవ వార్షికోత్సవం

కోదాడ టౌన్ ,మార్చి 21 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలో గ్రామ దేవత నాభి శిల బొడ్రాయి ఏడవ వార్షికోత్సవం శుక్రవారం కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు బారులు తీరారు. వేద పండితుల





వేదమంత్రోచ్చారణల నడుమ పూజా కార్యక్రమాలని కనుల పండువగ జరిపారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బిందెలతో జలాభిషేకాలు జరిపి బోనాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. కాగా కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు,శ్రీదేవి దంపతులు పీటలపై కూర్చొని బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి జలాభిషేకాలు జరిపి అమ్మవారికి తొలి బోనం సమర్పించి మొక్కులు చెల్లించారు. పట్టణ నలుమూలల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలి రావడంతో బొడ్రాయి వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది. ఈ కార్యక్రమంలో బొడ్రాయి పున ప్రతిష్ట కమిటీ సభ్యులు, ముత్యాలమ్మ కమిటీ, రైతు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లూరులో కుట్టుమిషన్ల పంపిణీ

చేతి కర్రలు అందుకున్న వృద్ధులు

ఆలేరు, మార్చి 21(ప్రజా జ్యోతి):
ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొల్లూరులో గురువారం మహిళలకు కుట్టుమిషన్లు,వృద్ధులకు చేతి కర్రలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆరుట్ల



ఫౌండేషన్ చైర్మన్ ఆరుట్ల సుశీల దేవి హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, యువతీయువతులు ఉపాధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని, కుట్టుమిషన్ ద్వారా మగ్గం వర్క్ నేర్చుకుంటే స్వయం ఉపాధిని పొందవచ్చని తెలిపారు. అదేవిధంగా, ఆలేరు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లాలో అనేక గ్రామాల్లో వృద్ధులకు చేతి కర్రలను అందజేసి, యువ మహిళలకు కుట్టుమిషన్లపై శిక్షణ ఇచ్చే కార్యక్రమాలను ఫౌండేషన్ నిర్వహిస్తోంది.
ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్, రైతు సంఘం జిల్లా నాయకులు కొల్లూరు రాజయ్య, సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి రెడ్డి ఆంజనేయులు, దార ఓదయ్య, రామ్ గోపాల్ రెడ్డి, కట్కూరి సోములు, గ్రామపంచాయతీ సాయిలు, చెడ్డ అరుణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఏఎస్పీ చైతన్య రెడ్డి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21.** కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో ప్రమాద స్థలాన్ని కామారెడ్డి అదనపు ఎస్పి చైతన్య రెడ్డి శుక్రవారం పరిశీలించారు. భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామంలో నూతన భవనం నిర్మాణం చేపడుతున్న పల్లె దావకాన లో ఇటీవల మరణించిన భవన నిర్మాణ కార్మికుడు విద్యుత్ ఘాతంతో ప్రమాదవశాత్తు మరణించడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్కు సంబంధించిన అధికారులతో మాట్లాడి ఇలాంటి ఘటనలు మరోసారి పునరావత్వం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి వెంట బిక్కనూర్ ఎస్సై ఆంజనేయులు ఉన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై అనిల్ కుమార్

– మహమ్మద్ ఖాసింఖాన్ జ్ఞాపకార్థం



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 21.** మాచారెడ్డి మండల కేంద్రం గజ్య నాయక్ తండ ఎక్స్ రోడ్లో ని శుక్రవారం మహమ్మద్ ఖాసింఖాన్ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని మాచారెడ్డి ఎస్ఐ అనిల్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ చలివేంద్రం గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు ఎండాకాలంలో త్రాగునీరు సమస్య లేకుండా ఈ చలివేంద్రాన్ని పెట్టడం జరుగుతుంది. ఈ చలివేంద్రాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలీ ఖాన్, రఫ్ ఖాన్ ,బాబా ఖాన్ , మహబూబ్ ఖాన్, అశ్రాఫ్ ఖాన్ , ఖలీల్, అబ్దుల్లా అభిషేక్, వంశీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహ స్వామి చుక్కాపూర్ ఆలయ కమిటీ నియామకం



**మాచారెడ్డి ప్రజాజ్యోతి మార్చి 21.** ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చుక్కాపూర్ లోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీని శుక్రవారం నియమించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ చేతుల మీదుగా నియామకపుత్రాన్ని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా శనిగరం కమలాకర్ రెడ్డి, కమిటీ సభ్యులుగా బండారి యాదగిరి రెడ్డి, గట్టగోని రామ గౌడ్, కొత్త కాపు రాజారెడ్డి, పాత లక్ష్మీరాజ్యం, ఎర్రబోయిన దేవయ్య, కందాడి బాల్ రెడ్డి, కర్రోల్లశంకర్ గౌడ్, ఐలేని వెంకట రాజేశ్వర్ రావు, నల్ల అంజయ్య, చింత రాకేష్ కుమార్, చింతల నర్సింలు తదితరులు నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకతో షబ్బీర్ అలీ ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

# తాగునీటికి ముందస్తు చర్యలు తీసుకోవాలి

– ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21.** ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలతో నీటి సరఫరా చేయాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తొ కలిసి కామారెడ్డి పట్టణం, నియోజకవర్గం లో త్రాగునీటి సమస్య పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. త్రాగునీటి సమస్య పరిష్కరించే దిశగా అధికారులు చేయాలు తీసుకోవాలని అన్నారు. సమస్యలు ఉత్పన్నం కాకముందే ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. కామారెడ్డి మున్సిపల్ ఏరియాలో అవసరం మేరకు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖల ద్వారా చేపడుతున్న పనులపై ఆయన సమీక్షించారు. మిషన్ భగీరథ ద్వారా చేపట్టే పైప్ లైన్ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఏరియాలో రోజుకు రెండు సార్లు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పట్టణంలో 33/11 కే.వి. అండర్ గ్రౌండ్ సబ్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూమిని గుర్తించి కేటాయించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, త్రాగునీటి అవసరాలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని, అవసరమేరకు ఉన్నతాధికారులకు వివరించి నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. కామారెడ్డి పట్టణంలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, రంజాన్ పండుగ నేపథ్యంలో రోజుకు రెండుసార్లు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పట్టణంలో 33/11 కే.వి. సబ్ స్టేషన్ కోసం అవసరమైన భూమిని గుర్తించాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులపై పెరిగిన బాధ్యతల భారం.. నిధుల కొరతతో ఆవేదన



**రాజంపేట మార్చి 21 (ప్రజా జ్యోతి)** పాలకవర్గాలు లేని పంచాయతీల్లో కార్యదర్శులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామపంచాయతీ పాలనలో తామే కీలక బాధ్యతలు నిర్వహించాల్సి వస్తుండటంతో, నిధుల లేమి వల్ల తీవ్ర ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నారు. నిధుల కొరతతో ఇబ్బందులు పాలకవర్గాల పదవీకాలం ముగిసినప్పటి నుంచి పంచాయతీ నిర్వహణ పూర్తిగా కార్యదర్శులపైనే పడింది. ట్రాక్టర్లకు డీజిల్ ఖర్చులు, మరమ్మత్తులు, పారిశుద్ధ్య నిర్వహణ, స్మశాన వాటికల నిర్వహణ, జీపి కార్మికుల జీతాలు %-% అన్నింటికీ నిధుల లేమి పెద్ద సమస్యగా మారింది. పంచాయతీల నిర్వహణకు నెలకు కనీసం 50,000 నుంచి 1 లక్ష వరకు అవసరం కాగా, గత 12 నెలలుగా కార్యదర్శులు సొంత ఖర్చుతో పనులు నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రత్యేక అధికారులు ఉన్నా లేనట్లుగా ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించినప్పటికీ, వారు గ్రామాలకు తక్కువగా వస్తున్నారు. పంచాయతీల నిర్వహణపై వారి ప్రభావం లేదని కార్యదర్శులు ఆరోపిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడం వల్ల పరిస్థితి మరింత దిగజారింది. ఆవేదన వ్యక్తం చేసిన కార్యదర్శులు “అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణ, ఇతర కీలక పనులన్నీ నిధుల కోసం ఎదురుచూస్తున్నాయి. కార్మికుల జీతాలు ఇవ్వలేక, పనులు నిలిచిపోయాయి. ఇక ఎంతకాలం సొంతంగా భరించాలి?” అని కార్యదర్శులు వాపోతున్నారు. నిధుల విడుదలపై డిమాండ్ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే తక్షణమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను విడుదల చేయాలని కార్యదర్శులు కోరుతున్నారు. పండగలు సమీపిస్తున్న తరుణంలో ఏర్పాట్లకు కూడా నిధుల అవసరం ఉంది. తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం



**రాజంపేట మార్చి 21 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయడంతో రాజంపేట మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో మాదిగలు, మాదిగ ఉప కులాలకు చెందిన ప్రజలు శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాజంపేట మండలంలోని ఆర్గొండ, రాజంపేట గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మహిళ జిల్లా అధ్యక్షురాలు సట్టిగారి లక్ష్మీ, మాదిగ జర్నలిస్ట్ ఫోరం నాయకులు కుంటోళ్ల యాదయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మార్చి 20న తెలంగాణ శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లును అమలు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వీరంతా 30 ఏళ్లుగా కొనసాగుతున్న పోరాటం ఫలంగా శుక్రవారం విజయాన్ని అందుకున్నామంటూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద సంబరాలు జరుపుకుని మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మార్పీఎస్ నాయకులు కర్రోళ్ల రవి, రాజనర్సు, గంగారాం, దొబ్బల రాజకుమార్, రామగళ్ళ నవీన్, దొబ్బల ప్రవీణ్, కొలిమి శ్రావణ్, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకున్నా అక్రమ నిర్మాణాలు పట్టించుకోని అధికారులు



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 21.** కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండల్లోని తాడ్కోల్ గ్రామం లోని ఎర్రమను కూర్చే లో ఇష్టా రాజ్యాంగ అక్రమ నిర్మాణాలు గ్రామపంచాయతీ అనుమతులు లేకుండా ఎమ్మార్వో పట్టా లేకుండా గిఫ్ట రూపంలో అడ్డగోలు అక్రమ నిర్మాణాలు చోద్యం చూస్తున్న ఎమ్మార్వో గ్రామపంచాయతీ నిర్లక్ష్యమే కారణమంటున్న ప్రజలు అడ్డు అదుపు లేకుండా నిర్మాణాలు పూర్తి దశకు నిద్రపోతున్న అధికారులు.

## ఆపరేషన్ నిమిత్తమై రక్తదానం

– సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేసిన రాకేష్

– ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21.** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సలీమ కు గర్భసంచి ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తాన్ని రక్తదాత రాకేష్ సకాలం స్పందించి రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. రక్తదానంతో ఆదర్శంగా నిలిచిన రక్తదాత రాకేష్కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరఫున అభినందనలు తెలియజేశారు.

## మొదటిరోజు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతం

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 21.** శుక్రవారం నుండి ప్రారంభం అయిన పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజున ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాల కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. పరీక్ష కేంద్రంలోని తరగతి గదులను పరిశీలించారు. మాల్ ప్రాక్టీస్ జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 64 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులకు గాను, 12,552 మంది విద్యార్థులు పరీక్ష రాశారని, 27 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. కలెక్టర్ వెంట కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్ ఉన్నారు.

# ఇజ్రాయిల్ నరమేధాన్ని నిలువరించాలి



**రామారెడ్డి మార్చ్ 21 (ప్రజా జ్యోతి)** రక్తపు రుచి మరిగిన ‘ఫాసిస్ట్ ఇజ్రాయిల్ దేశం’ అమెరికా అండతో పాలస్తీనా ప్రజానీకంపై నరమేధాన్ని నిరాటకంగా కొనసాగిస్తూ యుద్ధ నేరాలకు పాల్పడుతోంది. భారీగా పౌర మరణాలకు మరియు మరచిపోలేని నెత్తుటి గాయాలకు ఇజ్రాయిల్ కారణమవుతూనే ఉంది. యావత్ ప్రపంచం ఆక్షేపిస్తున్నా కూడా ఇజ్రాయిల్ ఏకపక్షంగా యుద్ధన్మాదంతో ముందుకెళుతోంది. ‘హమాస్ అంతమే లక్ష్యం’ అని పేర్కొంటూ ఇజ్రాయిల్ మారణహోమాన్ని సమర్థించుకుంటోంది. ఈ రకంగా ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడులతో నేడు గాజా ఒక ‘మృత్యుకూపం’గా మారిపోయింది. లక్షలాది మంది ప్రజానీకం అనేక సమస్యలతో విలవిలలాడుతుండడం హృదయవిదారకరం. శాంతిభద్రతా పరిస్థితులు రోజురోజుకు మరింతగా క్షీణిస్తుండడంతో నేడు గాజా అంతటా అమానవీయవీయ విషమ పరిస్థితులు నెలకొని ఉండడం కడు విషాదకరం.

**2025 జనవరి 19 నాడు..!**

హమాస్తో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత ఆ ఒప్పందానికి తూట్లు పొడుస్తూ ఇజ్రాయిల్ సైనిక దళాలు మళ్ళీ గాజాపై భీకర దాడులకి పాల్పడుతూ మృత్యుకూపంగా మార్చడం ఏమాత్రం సహేతుకం కాదు. పవిత్ర రంజాన్ మాసంలోనే ఇజ్రాయిల్ సైనిక దళాలు ఈ దాడులకి పాల్పడడాన్ని చాలా సునిశితంగా గమనించవచ్చు. ‘కాల్పుల విరమణకి సజావుగా కట్టుబడి ఉండాలి ‘అని అంతర్జాతీయం గాను ఒత్తిడి వస్తున్ననూ కూడా వాటన్నింటిని తోసిపుచ్చుతూ ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదంతో దుందుకుడుగా వ్యవహరిస్తుండడం ఏమాత్రం సహేతుకం కాదు.

**కాల్పుల విరమణ ఒప్పందం..!**

అమల్లో ఉండగానే కాల్పుల విరమణ ఒప్పందానికి మధ్యలోనే తూట్లు పొడిచి ఈ నెల 18 నాడు గాజాపై ఇజ్రాయిల్ దాడులకు పాల్పడడం అత్యంత హేయమైన చర్యకు నిదర్శనం కాగలదు. అలా విచక్షణారహితంగా రెండు రోజుల పాటు వైమానిక దాడులు చేసిన ఇజ్రాయిల్ సైనిక దళాలు తాజాగా గాజాపై భూతల దాడులను తిరిగి కొనసాగిస్తూ అత్యంత పాశవికంగా వ్యవహరిస్తున్న తీరు కడు ఆక్షేపనీయం. గత మూడు రోజులుగా ఇజ్రాయిల్ సైనిక దళాలు కొనసాగిస్తున్న వైమానిక మరియు భూతల దాడులతో 200 మందికి పైగా చిన్నారులతో పాటు మొత్తం 506 మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం విచారకరం.

**గాజాలో 2023, అక్టోబరు 7 నుండి నేటి వరకు..!**

ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 61,700 మందికి పైగా పాలస్తీనా ప్రజలు చనిపోగా 1,12,000 మందికి పైగా ప్రజలు గాయపడడం ఇజ్రాయిల్ నరహంతక యుద్ధోన్మాదానికి పరాకాష్టగా నిలుస్తుంది. వీరిలో మూడింట రెండొంతుల మంది మహిళలు మరియు బాలలు ఉండడం గమనార్హం. ఇజ్రాయిల్ యుద్ధోన్మాద క్రూరత్వాలకు గాజా ప్రజలు బలి కావడం కడు విషాదకరం.

**నేడు గాజా ప్రజానీకం...!**

కడు దయనీయ పరిస్థితులతో కొట్టుమిట్టాడుతూనే బిక్కుబిక్కుమంటూ యుద్ధం నడుమ దుర్భర జీవితాలను గడుపుతున్నారు. ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నారు. గాజాలో మానవతా సాయం సరిగా అందకపోవడంతో చాలా మంది ఆకలితో అలమటిస్తూ మృత్యువు లోగిళ్లకు బలైపోవడం కడు విచారకరం. గాజా ప్రజలకు మానవతాసాయాన్ని అందించేందుకు ఇజ్రాయిల్ ఆంక్షలు సైతం అడ్డుగా ఉండడాన్ని అంతర్జాతీయ సమాజం చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తూనే ఉంది. ఏది ఏమైననూ నేడు ‘ఇజ్రాయిల్ క్రమంగా ప్రపంచ దేశాల మద్దతును కోల్పోతూనే ఉంది’ అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఒంటెద్దు పోకడలతో దుందుకుడుగా వ్యవహరిస్తున్న ఇజ్రాయిల్ భవిష్యత్తులోనూ ఒంటరిగా మిగిలిపోయే ప్రమాదం లేకపోలేదు.

**ఫాసిస్ట్ ఇజ్రాయిల్ కాల్పుల విరమణకి...!**

మధ్యలోనే తూట్లు పొడిచి ఈ రకంగా మరోసారి అమానుష మారణకాండకు పాల్పడుతుండం ఏమాత్రం మానవీయం కాదు. ‘గాజాలో మానవ హననానికి స్వస్తి పలకాలి’ అని గతంలో అంతర్జాతీయ న్యాయస్థానం ఇజ్రాయిల్ను ఆదేశించిననూ ఆ ఆదేశాన్ని ఇజ్రాయిల్ పెడచెవిన పెట్టడం ఏమాత్రం సహేతుకం కాదు. అందువలన ఇకనైననూ ఇజ్రాయిల్ తన ఫాసిస్ట్ యుద్ధోన్మాద విధానాలను విడనాడాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్య సమితి ( ఐరాస ) భద్రతా మండలి ఆమోదించిన తీర్మానానికి ఇజ్రాయిల్ కట్టుబడి ఉండాల్సిన అవసరం నేడు తప్పకుండా ఉంది. తద్వారా గాజాలో కాల్పుల విరమణ సజావుగా జరిగి అంతిమంగా నరమేధాన్ని నిలువరించి శాంతిని నెలకొల్పవచ్చు. ఏది ఏమైననూ గాజాలో ఇజ్రాయిల్ నరమేధాన్ని నిలువరించేంత వరకు అంతర్జాతీయంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులు నిరవధికంగా ఉద్యమించాల్సిన అవసరం తప్పకుండా ఉంది.

# గోటి తలంబ్రాలను పంపిణి చేసిన సిఐ సైదా

### రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి అమోఘం

### భద్రాచల తలంబ్రాల్లో పాల్గొనడం సంతోషదాయకం

రాయపోల్ మార్చి 21 ప్రజా జ్యోతి

శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ నిర్వహిస్తున్నటువంటి భద్రాచల సీతారాముల కల్యానానికి అందించే గోటి తలంబ్రాలు శుక్రవారం



నాడు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు సిఐ సైదా గారికి అందజేయగా సిఐ చేతుల మీదుగా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామకోటి రామరాజు ఆధ్యాత్మిక కృషి, పట్టుదల అమోఘం అన్నారు. గోటితో వడ్లను వలిచి అందించే అద్భుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి రామభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు అభినందనీయం అన్నారు.

# మహిళలు చైతన్యం కావాలి

- అప్పుడే లైంగిక వేధింపులకు అడ్డుకట్ట
- ఎస్ఐ చంద్రమోహన్

జగదేవపూర్:మార్చి21(ప్రజాజ్యోతి)

సమాజంలో ప్రతి ఒక్కరిలో చైతన్యం తీసుకురావడం ద్వారానే మనుషుల అక్రమ రవాణాను, మహిళల పట్ల లైంగిక వేధింపులను అడ్డుకోవచ్చని ఎస్సై చంద్రమోహన్, ఎంపీడీఓ రాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి భవనంలో ఆయా గ్రామాల



మహిళా సంఘాల సభ్యులకు ఏర్పాటు చేసిన మానవ అక్రమ రవాణా, లైంగిక వేధింపుల ఒకరోజు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రమోహన్, ఎంపీడీఓ రాంరెడ్డి మాట్లాడుతూ... తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకం ప్రత్యేక చొరవ తీసుకోవాలని, వారి ప్రవర్తనలో ఎప్పటికప్పుడు మార్పులను గమనిస్తూ ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు చెప్పే మాయ మాటలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు బానిసవ్వకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో అక్షరాస్యత శాతాన్ని పెంచే విధంగా ప్రతి ఒక్కరు చదువుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా అపరిచిత వ్యక్తులు తారాసపడిన, బాల్య వివాహాలు జరిపించిన తమ దృష్టికి తీసుకురావాలని వారి పట్ల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఏపిఎం కిరణ్, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు, ఆయా గ్రామాల మహిళా సంఘం సభ్యులు సిఏలు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా భాద్యతలు చేపట్టిన రఫీకున్నిసా

కొల్చారం (ప్రజాజ్యోతి )

మండల అభివృద్ధి అధికారిని గా రఫిక్కునిసా ఆదివారం నాడు



బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు పెద్ద శంకరం పేట మండల అభివృద్ధి అధికారిగా పని చేసిన ఆమె బదిలీపై కొల్చారం రాగా ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంచార్జి ఎంపీడీఓ నుండి ఛార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీఓ మాట్లాడుతూ మండలం లోని సమస్యలు ఉంటే నేరుగా తనను కలిస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండలం లోని అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు సహకారంతో ముందుకు సాగుతామన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే

మెదక్( ప్రజాజ్యోతి )

మెదక్ పట్టణం 13 వ వార్డ్ ద్వారకా నగర్ కాలనీలో శ్రీ అభయ ఆంజనేయ స్వామిని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి శుక్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. తన మనవడు సుహాన్ష్ రెడ్డి రెండవ జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు



తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అభయానికి మారుపేరుగా నిలిచే ఆంజనేయస్వామి ఆరాధ్య దైవం అన్నారు. ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులతో మెదక్ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,తాజా మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి, మెదక్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ లు సులోచన ప్రభు రెడ్డి, అకిరెడ్డి.కృష్ణ రెడ్డి, మామిళ్ళ. ఆంజనేయులు, ఆర్కే శ్రీనివాస్,జయరాజ్,నాయకులు ప్రభు రెడ్డి,లింగ రెడ్డి, కృష్ణ గౌడ్,కసాపురం. మధు, జుబేర్ అహ్మద్,ఫాజిల్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్తలు గుర్తింపు

నంగునూర్: (ప్రజా జ్యోతి )

కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని



,ఎవరికి ఏ పదవి ఎవరికి ఇవ్వాలో అధిష్టానానికి తెలుసని నంగునూర్ మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ అన్నారు. శుక్రవారం నాడు నూతనంగా నియామకమైన జిల్లా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాదుల ఆత్మ రాములును కాంగ్రెస్ పార్టీ తరుపున మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షులు ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ ఆత్మ రాములు కాంగ్రెస్ పార్టీలో లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్ఎస్ యూఐ ,యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలో పని చేశారని గుర్తుచేశారు. న్యాయవాద వృత్తిని విజయవంతంగా కొనసాగిస్తున్నారనీ, అదే సమయంలో కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయపరమైన సలహాలు ఇచ్చారని తెలిపారు.

గతంలో బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ కార్యకర్తలపై పెట్టిన అక్రమ తన వాదనలు వినిపించి, పార్టీ కార్యకర్తలకు ధైర్యాన్నిచ్చారన్నారు. ఆత్మ రాములు సేవలను పార్టీ అధిష్టానం గుర్తించి అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించిందనీ, పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు వస్తుందన్నదానికి ఇదే నిదర్శనమన్నారు. త్వరలోనే అధిష్టానం అన్ని నామినేటెడ్ పదవులు ఇస్తుందని, కష్టపడ్డ ప్రతి కార్యకర్త గుర్తింపు ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోజు రాములు, పోల్ రెడ్డి నగేష్, నవీన్, అభిరామ్, లడ్డు, మహేందర్,శ్రీధర్ బొజ్జ గోపి రమేశ్ పాల్గొన్నారు.ఖ

# సిద్ధిపేట అభివృద్ధికి కాంగ్రెస్ కట్టబడివుంది

### సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్

సిద్ధిపేటబీ (ప్రజా జ్యోతి )

ఎన్జీవో సంఘాలు ఇచ్చిన నిత్యవసర సరుకులు ఉన్న రంజాన్ తోఫాలను బిఆర్ఎస్ పార్టీ ఇచ్చినట్లుగా ఎన్ని కుట్రలు పన్నినా చివరికి ఆ ధర్మంపై ఆగ్రహానికి గురిగాక తప్పదు అని అన్నారు. రంజాన్ నెలలో నిరుపేద ముస్లింలకు సేవ సంస్థలు అందిస్తున్న రంజాన్ తోఫాల విషయంలో బిఆర్ఎస్ నాయకులు విభేదాలు సృష్టించే




ప్రయత్నం చేశారని అన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా నిరుపేద ముస్లింలకు రంజాన్ గిఫ్టులు అందిస్తే మేము స్వాగతిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వల్లే ముస్లింల అభివృద్ధి జరుగుతోంది అని అన్నారు. మరింత అభివృద్ధి జరగాలంటే సేవా సంస్థలు ముందుకు రావాలి అని అన్నారు. సిద్ధిపేట అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని అన్నారు. బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన తన్జీమ్ బిఆర్ఎస్ నాయకుల కాళ్లు అడుగులు వత్తేలా వ్యవహరించడం మానుకోవాలని అన్నారు. ఇకనైనా తంజీమ్ కమిటీలో మార్పు రావాలని లేదంటే ముస్లిం ప్రజల పార్టీకి చెందిన నాయకులు కొండం సంపత్ రెడ్డి మచ్చ వేణుగోపాల్ రెడ్డి లాంటి నాయకులు సిద్ధిపేట లో భూములను కబ్జాలు చేశారని అన్నారు. సిద్ధిపేట పట్టణంలోని 1340 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూములను మీరు కబ్జా చేయలేదా అని అన్నారు. అధికారం ఉందని మీరు చేసిన కబ్జాలను త్వరలోనే బండారం బయట పెడతాను అని కబ్జాలపై చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. రంజాన్ తోఫాలను అందించేందుకు కృషి చేసిన సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణకు ధన్యవాదాలు అని అన్నారు. సహకరించిన పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు. ఈ సహకారం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వహాబ్ యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్. ఎన్ ఎస్ యు ఐ డిస్టిక్ ప్రెసిడెంట్ అజ్మత్ ఎన్ఎస్ యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషాద్. మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం. అజ్మత్ అలీ జునేద్. పాల్గొన్నారు

# సమర్థవంతంగా పరీక్ష లు బాగా రాయండి

### అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండాలి ఎలాంటి ఇబ్బంది రావద్దు

కొల్చారం (ప్రజాజ్యోతి).

కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి నేపథ్యంలో.కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి పరీక్ష నిర్వహణ తీరును




పరీక్ష కేంద్రాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. శుక్రవారం నుండి పదవ తరగతి పరీక్ష లు ప్రారంభం అయిన కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు 10402 హాజరు కావాల్సి ఉండగా, 10,373 మంది హాజరయ్యారని, వివిధ కారణాల చేత 29 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తన వైఖరి మార్చుకొని స్వచ్చాందంగా అభివృద్ధి పనులకు సహకరించాలి..

-అభివృద్ధి కి సహకరించాల్సిన ఎమ్మెల్యే రాజకీయ స్వార్థంతో పనులను అడ్డుకోవడం దారుణం...

-చేతనైతే రాజకీయంగా ఎదురుకోవాలి అభివృద్ధి పనులను అడ్డుకోకూడదు.

వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 21.

నర్సాపూర్ నియోజకవర్గం లో ప్రభుత్వం తో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారం తో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి అన్నారు. అభివృద్ధి కి సహకరించాల్సిన ఎమ్మెల్యే రాజకీయ స్వార్థంతో పనులను అడ్డుకోవడం దారుణమని, ప్రజల సౌకర్యార్థం సెహగల్ స్వచ్ఛంద సంస్థ నియోజవర్గంలో కోట్ల రూపాయలు వెచ్చిస్తుంటే ప్రోటోకాల్ పేరిట నియోజకవర్గం లోని అధికారులపై బెదిరింపులకు దిగడం శోచనీయం అన్నారు. ముఖ్యంగా అన్నదాతలను దృష్టిలో ఉంచుకొని వాగు లపై చెక్ డ్యామ్, చెరువులు కుంటల్లో పూడికతీత పనులు, కట్ట వెడల్పు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల రక్షణ కోసం పాఠశాలలో ప్రహరీలు సెహగల్ స్వచ్ఛంద సంస్థ చేపడుతుంటే వాటిని అడ్డుకోవడానికి ఎమ్మెల్యే ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం. చేతనైతే రాజకీయంగా ఎదురుకోవాలి కానీ అభివృద్ధి పనులను అడ్డు కోవద్దన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే తన వైఖరి మార్చుకొని స్వచ్చాందంగా అభివృద్ధి



పనులకు సహకరించాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నరేందర్ రెడ్డి.

## ఆడబిడ్డలకు వరం... కళ్యాణ లక్ష్మి షాదిముభారక్ పథకం.

ఎమ్మార్వో తులసిరామ్

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి): మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయ అవరణములోనీ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని తహసీల్దార్ తులసిరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి, షాదిముభారక్ 25 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చెయ్యడం జరిగింది. ప్రభుత్వం ఆడపడుచులకు అండగా ఉంటు ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని అనేక మహిళ సంక్షేమ అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు మాన్ కిషన్ సుభేదార్ ,జోగిపేట ఏఎంసీ వైస్ చైర్మన్ సత్యనారాయణ , మండల ఆర్ఐ సాయి శ్రీకాంత్,మండల సీనియర్ నాయకులు మల్లారెడ్డి,మండల మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, సాగర్,పాపయ్య,భక్తుల కిషోర్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్,ఏఎంసీ డైరెక్టర్లు సంగమేశ్వర్,రాజేష్ నాయకులు నాగరాజ్, ఆయా గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ ఆశీస్సులతో మండల ప్రజలకు పాడి పంటలు సమృద్ధిగా పండాలి

చిన్నకోడూర్ , మార్చి 21 ( ప్రజా జ్యోతి):

మండల కేంద్రం లో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి గంగమ్మ తల్లి జాతర మహెూత్సవనికి కాంగ్రెస్ ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, సంఘము సభ్యుల ఆహ్వానం మేరకు మండల అధ్యక్షులు



కాంగ్రెస్ పార్టీ మీసం మహేందర్ గంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లి దీవెనలతో మండల ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషలతో ఉండాలని పాడి పంటలు అభివృద్ధి చెందాలని గంగదేవిని వేడుకున్నారు అనంతరం తీర్థ ప్రసాదలు స్వీకరించారు అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దేవాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ చొరవతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని గంగపుత్ర సంఘము సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు మాసం శేషు, ఉడుత వేణు, ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా తాసిల్దార్ ను కలిసిన కురుమ సంఘం సభ్యులు

చిన్నకోడూర్, మార్చి 21(ప్రజా జ్యోతి)

:మండల కేంద్రంలో కురుమ సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోని



మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, కార్యదర్శి రవి, సభ్యులు లచ్చయ్య పరిసరాములు మల్లేష్ ,అజయ్ మల్లయ్య ,రాహుల్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు ప్రశాంతంగా పదవ తరగతి పరీక్ష

రాయపోల్ మార్చి 21,(ప్రజా జ్యోతి)బీ

రాయపోల్ మండలంలో శుక్రవారం ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. మండలంలోని 2పరీక్ష కేంద్రాల్లో ఎక్కడ



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగాయన్నారు. మొత్తం 411 మంది విద్యార్థులకు గాను 409 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని పేర్కొన్నారు. బేగంపేట్ పరీక్ష కేంద్రంలో ఒక విద్యార్థి పరీక్షకు గైరాజర్ అయ్యారు, రాయపోల్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం లోని ఒక విద్యార్థి గైరాజర్ అయ్యారని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ రాయపోల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రభుదాస్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు పై అవగాహన సదస్సు

### జిల్లా వ్యవసాయ అధికారి రాధిక

రాయపోల్ మార్చి 21 ప్రజా జ్యోతి

రాయపోల్ మండల కేంద్రంలో రైతు వేదికలో అధిక సాంద్రత పత్తి సాగు పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి రాధిక హాజరై మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో చీడ పీడల యాజమాన్యం గురించి చేపట్ట వలసిన సస్యరక్షణ చర్యల గురించి రైతులకు తెలిపారు. అదేవిధంగా ఎరువుల యాజమాన్యం మరియు మొక్క ఎదుగుదల నియంత్రకాలైన మెపిక్వాటుక్లోరైడ్(చమత్కార్) దాని యొక్క ఉపయోగాలు మరియు రైతుల సందేహాలకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డా . నల్కర్ ,కీటక శాస్త్ర నిపుణులు అయిన డా . రవి , అగ్రానమీ శాస్త్రవేత్త ప్రతాప్ రెడ్డి రైతులకు అధిక సాంద్రత ప్రత్తి సాగు పై అవగాహన కల్పించారు. ఈ ఈకార్యక్రమం లో గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, మండల వ్యవసాయ అధికారి ఆర్. నరేష్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రజిత , కవిత, ప్రవీణ, కె వి కె యంగ్ ప్రొఫెషినల్స్,రాశి విత్తన బృందం మరియు రైతులు పాల్గొన్నారు . గ్రామంలో రైతులు పాల్గొన్నారు.



## ప్రతి మహిళను నాయకత్వం కోసం శక్తివంతం చేయడమే మా లక్ష్యం

• శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం




**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** మహిళలు రాజకీయాల్లో చురుకుగా పాల్గొన్నప్పుడే నిజమైన సమానత్వం, న్యాయం సాధించబడతాయని, ఇందిరా ఫెలోషిప్ తెలంగాణ కో ఆర్డినేటర్ విజయలక్ష్మి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇందిరా ఫెలోషిప్ బూట్ క్యాంపు ఇందిరా ఫెలోషిప్ కన్వీనర్ విజయలక్ష్మి, రమణి రెడ్డి ఆధ్వర్యంలో బేగంపేట్ లోని తాతచారి నగర్ లో నిర్వహించిన జిల్లా స్థాయి బూట్ క్యాంప్ గొప్ప విజయాన్ని సాధించింది. బూట్ క్యాంపు కి ముఖ్య అతిథిగా విచ్చేసిన సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ కోట నీలిమ, శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం, జాతీయ పరిశోధనా అధిపతి హానికా రేషే ఏఐసీసీ, మేడ్చెల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజానోళ్ళ లక్ష్మి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరు కావడం ద్వారా ఈ కార్యక్రమం మరింత సుసంపన్నమైంది. ఇందులో ప్రముఖ అతిథి ఆహ్వానితుల నుండి శక్తివంతమైన, ప్రేరణాత్మక ప్రసంగాలు చేసారు. సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి కోట నీలీమా తన మాటలతో హాజరైన వారిని ప్రేరేపించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహ వ్యవస్థాపకురాలు ఇందు శ్రీరంగం మహిళలను శక్తివంతం చేయడం, మహిళలకు నిజమైన నాయకత్వం అనే తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. సమాన హక్కులు మరియు యాజమాన్యం అనే ఆలోచన ఆధారంగా మహిళా కేంద్రీకృత రాజకీయాలను బలోపేతం చేయడం, అట్టడుగు స్థాయి మహిళా రాజకీయ నాయకులను సృష్టించడం శక్తి అభియాన్ లక్ష్యం అని అన్నారు. ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి ఈ కార్యక్రమానికి మద్దతు ఇవ్వడంలో ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి సమిష్టి కృషి ఈ కార్యక్రమాన్ని పాల్గొన్న వారందరికీ చిరస్మరణీయమైన, ప్రభావవంతమైన అనుభవంగా మార్చింది. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం, మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా మహిళా బ్లాక్ అధ్యక్షురాళ్లు, డివిజన్ మహిళా అధ్యక్షులురాళ్లు కృష్ణవేణి, రాధ, రజిత, జోజమ్మ, చంద్రకళ, జ్యోతి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బెషరత్‌గా గాదరి కిషోర్ క్షమాపణలు చెప్పాలి .... చిరుమర్తి రాజు



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** సూర్యాపేటలో జరిగిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో తుంగతుర్తి మాజీ శాశన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ మా ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ఉద్దేశించి నోటికీ వచ్చినట్లు బూతులు మాట్లాడిన కిషోర్ వెంటనే ముఖ్యమంత్రి కి బేశరత్ గా క్షమాపణ చెప్పాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర నాయకులు చిరుమర్తి రాజు డిమాండ్ చేసారు. ఇంకా అధికారంలో ఉన్న అహంకారంతో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని, తుంగతుర్తి లో నిన్ను బొంద పెట్టిన ఇంకా సిగ్గులేదని హెడ్డవా చేసారు. మీ వల్లనే మీ పార్టీ నీ చిదరించుకున్నారని అని అన్నారు. ఇంకోసారి మా ముఖ్యమంత్రి పైన పిచ్చి మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోం అని, నాలుక చీరెస్తాం అని హెచ్చరించారు. మీ నాయకులకు మీకు మతిస్థిమితం లేక ఎం మాట్లాడుతున్నారో అర్ధం అవ్వటం లేదు అని వెంటనే పిచ్చి ఆసుపత్రి లో చేరాలని కోరారు.

## కమ్యూనిటీ వర్గాల వారితో న్యాయ అవగాహన సదస్సు

సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్






**సంగారెడ్డి, మార్చి 21, ప్రజాజ్యోతి ప్రతినిధి :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు న్యాయ సేవ సదన్ భవనం నందు, సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారి ఆధ్వర్యంలో వివిధ వర్గాల ప్రతినిధులకు న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు మాట్లాడుతూ కులాలు మతాలు వారీగా వారి వారి కమ్యూనిటీ హాలు నిర్మించుకొని అందులో తగు వివాదాలు పరిష్కరించిన విధంగా పెద్దల వారి సమక్షంలో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి తాతనుగుణంగా కేసుల సంఖ్య పెరగకుండా చిన్న చిన్న సమస్యలను వారి వారి వర్గాలు పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృధా వృధా కాకుండా చూసుకోవాలన్నారు మరియు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, వివిధ వర్గాల సంఘాల ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో వాహనం బోల్తా.. మహిళ మృతి



**రాయికోడ్ మార్చి 21 (ప్రజా జ్యోతి) :** బొలెరో వాహనం బోల్తా పడి మహిళ మృతి చెందిన సంఘటన రాయికోడ్ మండల పరిధిలో జరిగింది. పోలీసుల వివరాలు ప్రకారం.. చౌదర్ పల్లి గ్రామం నుండి రాయికోడ్ మండల హస్నాబాద్ గ్రామానికి వెళ్లి,తిరిగి వస్తుండగా గురువారం సాయంత్రం అందాజ 7:30 సమయంలో సింగీతం గ్రామ శివారులో అదుపుతప్పి బోల్తా పడటంతో చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మాణేమ్మ, యశోద, మనీషా, అశ్విత, హారిక కు తీవ్ర గాయాలు కావడంతో అంబులెన్స్ లో జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మాణేమ్మ పరిస్థితి విషమించడంతో చనిపోయినట్లు డాక్టర్ తెలిపారు. బొలెరో డ్రైవర్ రాములు ఆజాగ్రత్తగా స్పీడ్ గా నడపడం వల్లనే నా భార్య చనిపోయిందని ఆమె భర్త దొడ్ల నారాయణ ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై నారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పట్టణంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు

● జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ● మున్సిపల్ అధికారులు మిషన్ భగీరథ సిబ్బందితో కలెక్టర్ సమీక్ష









**సంగారెడ్డి, మార్చి 21, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** సంగారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా, నిరంతరంగా శుద్ధమైన త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ ఇంజనీర్లు, మున్సిపల్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆదేశించారు. శుక్రవారం మిషన్ భగీరథ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్లతో కలిసి పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ వద్ద సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడారు ముఖ్యంగా వేసవిలో నీటి ఎద్దడి సమస్య ఎదురుకాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి కాలంలో నీటి అవసరాలకు అనుగుణంగా తగినన్ని వాటర్ ట్యాంకులను సిద్ధం చేయాలని సూచించారు. అంతేకాకుండా, ప్రత్యామ్నాయ నీటి వనరులను ఉపయోగించి పట్టణం, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాను నిరంతరంగా కొనసాగించాలని, జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన నీరు అందించడమే కాకుండా, నీటి వృధాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అమృత జల్ 2.0 పథకం కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో డ్రైవర్స్ కాలనీ లోగల మిషన్ భగీరథ పంప్ హౌస్ పరిశీలించారు. పట్టణ ప్రజలకు ప్రతి రోజు తాగునీరు సరఫరా చేసే విధానాన్ని, రాజంపేట ఫిల్టర్ బెడ్‌ను సందర్శించి వాటర్ క్లీనింగ్ ప్రక్రియ, నీటి నిల్వ వివరాలను అడిగితెలుసుకున్నారు. మిక్సింగ్, క్లోరినేషన్ ప్లాంట్ల నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగివుండాలని అన్నారు. సంగారెడ్డి పట్టణంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకంగా, వేసవి కాలంలో పట్టణ పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నీటి సరఫరాతో పాటు పట్టణంలోని పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పనులను వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ రఘువీర్, ఈ ఈ విజయలక్ష్మి, మునిసిపల్ కమిషనర్ ఎస్సివికె చవాన్, మునిసిపల్ డిప్యూటీ ఇంజనీరింగ్ అధికారి ఇంతియాజ్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ అధికారి కృష్ణ మోహన్, ఏఈ రఘువీర్, అద్దికారి అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ





**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరకపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ చిట్టి రెడ్డి శ్రీధర్ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాపిరెడ్డి నగర్‌లో కాలనీ నాయకులు, అభిమానుల మధ్య చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా భారీ ఎత్తున కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఎన్నో వడదడుగులు ఎదుర్కొంటూ వస్తున్న చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డిని అభినందిస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు. రానున్న కార్పొరేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లకు గెలుపు దిశగా కృషి చేయాలని అన్నారు.

## ఇంద్ర మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



**కూకట్ పల్లి, మార్చి 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలో కెపిహెచ్బి ఏడవ ఫేస్ లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి ఇంచార్జ్ బండి రమేష్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిధులకు హాజరై మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మహిళలను కోటీశ్వరాలను చేసే దిశగా అడుగులు వేస్తున్న రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. బండి రమేష్ మాట్లాడుతూ ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్న యమునా వారి టీం కి అభినందనలు తెలియజేశారు. ఇలాంటివి రాబోయే కాలంలో మరెన్నో ప్రారంభించాలని మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌డిసి సెంట్రల్ కమిటీ సెక్రటరీ కరుణాకర్ నాయుడు, పుష్ప రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సంజీవరావు, మేకల మైకల్ డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, సంధ్య, పొన్నం రజిత, జోజమ్మ, బండి సుధా, లక్ష్మీ అరవింద, పొడుగు అప్పారావు, నజీర్, అక్బర్, శివ చౌదరి, రమణ, కూకట్పల్లి క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ క్రిస్టోఫర్, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, కృష్ణారెడ్డి, గిరి నాయుడు, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులు అవలంబించాల్సిన అవసరం ఉంది











• జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
• కలెక్టరేట్లో ఐసిడిఎస్, అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్ల ఆధ్వర్యంలో 9వ పూర్వ బాల్య సంరక్షణ, విద్య విద్యపై జిల్లా స్థాయి సదస్సు
• అంగన్వాడి టీచర్లు అవలంబిస్తున్న నూతన బోధనా పద్ధతుల పై చర్చ
• సదస్సుకు హాజరైన జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల టీచర్లు

**సంగారెడ్డి, మార్చ్ 21, ప్రజాజ్యోతి ప్రతినిధి :** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాలలో నూతన బోధనా పద్ధతులను అవలంబిస్తూ పూర్వ బాల్యదశ విద్యార్థులకు సులువుగా వివిధ అంశాలలో పరిజ్ఞానం కలిగించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ లోని ఆడిటోరియంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిదవ పూర్వ బాల్య సంరక్షణ మరియు విద్య వార్షిక సదస్సు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టుల నుంచి సుమారు 350 మంది అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్లు అవలంబిస్తున్న ఉత్తమ పద్ధతుల పరిశీలనను వాటి ఆధారాలు అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి, ఆయా విషయాలపై చర్చించడానికి అంగన్వాడీ టీచర్లు అందరికీ అవకాశం కల్పించాలని ఉద్దేశంతో, గత తొమ్మిది సంవత్సరాలుగా ఈ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సదస్సులో చర్చించిన విషయాలు నూతన పాఠ్యప్రణాళిక అమలు చేయడంలో అంగన్వాడి టీచర్లు పాటిస్తున్న ఉత్తమమైన పద్ధతులు వాటి వలన పిల్లల అభివృద్ధిలో కలిగిన మార్పులు ఆధారంగా నూతన సిలబస్ ను, ప్రీస్కూల్ కార్యక్రమాల నిర్వహణలో అంగన్వాడీ టీచర్లు గమనించిన మార్పుల ను ఈ సదస్సులో చర్చించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పిల్లలలో జిజ్ఞాసను, సాంస్కృతిక అభివృద్ధిని పెంపొందించడానికి అంగన్వాడి టీచర్లు కల్పించిన అవకాశాలు వాటి ఫలితాలపై ఈ సదస్సులో చర్చించారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల మధ్య సమన్వయం కొరకు పాటించిన ఉత్తమ పద్ధతులు దాని ఫలితంగా పూర్వ ప్రాథమిక విద్య నిర్వహణలో, వచ్చిన మార్పులు, ఎదుర్కొన్న ఇబ్బందులు, వాటిని అధిగమించడానికి అవలంబించిన పద్ధతులు అంగన్వాడీ టీచర్లు కేంద్రంలో లేనప్పుడు హెల్పర్లు పిల్లలతో కృత్యాలను నిర్వహిస్తున్న విధానం పై చర్చించారు .ఈ సందర్భంగా ఐదు ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి టీచర్లు రాసిన వ్యాసాలు నుండి ఎనిమిది టీచర్లు తమ వ్యాస రూప ప్రతిపాదనల పేపర్ ప్రజెంటేషన్ చేశారు. 18 మంది టీచర్లు పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు .నలుగురు టీచర్లు చర్చా కార్యక్రమం ద్వారా తాము అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ఇతర టీచర్లతో పంచుకున్నారు. ఈ సదస్సు ద్వారా అంగన్వాడీ టీచర్లకు నూతన పాఠ్యప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంలో మెరుపులు విద్యార్థుల అభివృద్ధికి కల్పించాల్సిన అవకాశాలు మరియు హెల్పర్ల తో ఏ విధంగా సమన్వయం చేసుకోవాలి అనే విషయాలపై మంచి అవగాహన ఏర్పడింది. వీటితోపాటు ఐదు ప్రాజెక్ట్ నుండి టీచర్లు తయారు చేసిన మరియు అంగన్వాడీలో పిల్లలు ఉపయోగిస్తున్న మెటీరియల్ను కూడా ప్రదర్శించారు. సదస్సును ఉద్దేశించి రాష్ట్ర ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ఆన్లైన్ ద్వారా వర్చువల్ పద్ధతిలో తమ సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమములో ఉమెన్ డెవలప్మెంట్ చైల్డ్ వెల్ఫేర్ ఆర్జేడి శ్రీమతి మోతి, జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి లలిత కుమారి, జిల్లాలోని సి డి పి ఓ లు, సూపర్ వైజర్స్, ఐదు ఐసిడిస్ ప్రాజెక్ట్ నుండి దాదాపు 350 మంది అంగన్వాడి టీచర్లు, అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ సభ్యులు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికులకు సమస్యలు సత్వరమే పరిష్కరించండి లేదా ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తాం

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ డిమాండ్



**మార్చి 20, ఫరూక్నగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ డిమాండ్ చేశారు శుక్రవారం నాడు ఆయన ఫరూక్నగర్ మండలంలోని బూర్గుల గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులు పని ప్రదేశాన్ని సందర్శించారు అనంతరం కార్మికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల ఏపీఓ అరుణకు వినతిపత్రాన్ని అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి కార్మికులకు పనిచేస్తున్న తరుణంలో కాసేపు విరామం తీసుకోవడానికి ఎండ నుంచి ఉపశమనం కలిగించుటకు టెంటు ను ఏర్పాటు చేయాలని ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఇవ్వాలని అదేవిధంగా మంచినీటి సౌకర్యం కల్పించాలని మెడికల్ కిట్టును అందుబాటులోకి తేవాలని. పని దినాలను 100 రోజుల నుంచి 200 రోజులు పని దినాలు కల్పించాలని మరియు కనీస వేతనం 300 నుంచి 800 పెంచి ఇవ్వాలని అదేవిధంగా మెజర్మెంట్ లేకుండా పనిని కల్పించాలని కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి జాబ్ కార్డు ఇచ్చి పని కల్పించాలని ఆయన డిమాండ్. చేశారు. అనంతరం ఏపీఓ అరుణ మాట్లాడుతూ వెంటనే రేపటి నుంచి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని బూర్గుల గ్రామపంచాయతీ సెక్రటరీను ఆదేశించారు వెంటనే ఉన్నత అధికారులతో మాట్లాడి మండలం మొత్తం అన్ని గ్రామాల్లో అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు లాలయ్య. పెంటయ్య అంజయ్య. కృష్ణయ్య. యాదమ్మ. అలివేలు. పవన్. యాదయ్య. తదితరులు పాల్గొన్నారు..

## ఇరిగేషన్ శాఖ అధికారుల నిర్లక్ష్యం...

◆ ఇబ్బందులకు గురవుతున్న రైతులు...
◆ హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఎస్.యం.హుస్సేన్



**పరిగి, మార్చి 21 (ప్రజాజ్యోతి) :** ఇరిగేషన్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన తరి పొలాలకు సాగు నీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని జిల్లా హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.ఎస్.యం.హుస్సేన్ అన్నారు. వికారాబాద్ జిల్లాలోని కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలోని అక్కమ్మ చెరువుకు పూర్తి కేర్ టేకర్ (నీరటి) లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన కొందరు వ్యక్తులు ఆయకట్టు క్రింది పొలాలకు నీరు వెళ్లకుండా కాల్వలలో అలాగే ఎండి పోయిన వాగులో కరెంటు మోటర్లు, పైపులు వేసి తరి పొలాలకు నీరు వెళ్లకుండా చేస్తున్నారని వాటిని తొలగించా లని సంబంధిత శాఖ అధికారులకు, కలెక్టర్ కార్యాలయంలో రైతులు అర్జీలు పెట్టుకున్న ఇప్పటి వరకు కాల్వాలలో గల మోటర్లు, పైపులు తొలగించలేరని అసలు జిల్లాలో ప్రభుత్వ పాలన ఉందా రైతులంటే ప్రభుత్వానికి ఇంత చిన్న చూపు ఎందుకు అని హుస్సేన్ అన్నారు. చెరువు ఆయకట్టు కింద 3,4 వందల ఎకరాల వరి సాగవుతుందని కాల్వాలలో మోటర్లు బిగించడం వలన పంటలకు సరిపడ నీరు అందక గత రెండు సంవత్సరాలుగా పంటలు ఎండిపోతున్నా యని, దీని వలన రైతులకు కొన్ని లక్షల రూపాయల నష్టం జరుగుతుందని సంబంధిత శాఖ ఉన్నత అధికారులు వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని అలాగే కేర్ టెకర్ ను నియమించాలని కోరారు. త్వరలో గ్రామ రైతులతో కలిసి హ్యూమన్ రైట్స్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం వెంకట్ రెడ్డి తరపున కలెక్టర్ తోపాటు సంబంధిత ఉన్నత అధికారులను కలుస్తామని హెచ్ఆర్పిఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేన్ అన్నారు.

## ధారూర్‌లో పది పరీక్షలు ప్రశాంతం

**ధారూర్ మర్చి 21 ప్రజాజ్యోతి :** మండలంలో పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా కొనసాగాయని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కెరెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం విద్యార్థులు 292 మంది పరీక్ష రాయవలసి ఉండగా 291 మంది విద్యార్థులు మొదటి రోజు పరీక్షలకు హాజరైనట్లు ఒక విద్యార్థి పరీక్షలకు హాజరు కాలేదని మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం

**సంగారెడ్డి, మార్చి 21, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** భారత ప్రభుత్వం కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు అందించే ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం రెండవ దశ దరఖాస్తు గడువు ఈనెల 31 వరకు అనగా తేదీ:-31-03-2025 వరకు పోడగించారు. ఈ పథకంలో ని ముఖ్యంశాలు ఈ ఇంటర్న్ షిప్‌కి ఎంపికైన విద్యార్థులకు నెలవారి భత్యం 5000 రూపాయలు మరియు ఒకేసారి 6000 మంజూరు చేయబడతాయి 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం 6 నెలలు ఉద్యోగ శిక్షణ ఉంటుంది. ఈ ఇంటర్న్ షిప్ ద్వారా వాస్తవ ప్రపంచ అనుభవాన్ని పొందగలుగుతారు మరియు ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకుంటారు, ఇప్పటికే దాదాపు 3 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించబడ్డాయి. ఈ ఇంటర్న్ షిప్ పథకానికి కావలసిన అరత ప్రమాణాలు: 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వారై ఉండాలి కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉండకూడదు 10th,12th, ఐటిఐ పాలిటెక్నిక్ డిప్లమా డిగ్రీ పూర్తయి ఉండాలి. గత సంవత్సర కుటుంబ ఆదాయం ఎన్ని లక్షలలోపు కలిగి ఉండాలి దరఖాస్తు చేయు విధానం: pminternship.mca.gov.in పోర్టల్ సందర్శించి లాగిన్ చేయండి మీ ఆసక్తులు ఆధారంగా వివిధ రంగాలలో అవకాశాలను గరిష్టంగా 5 ఇంటర్న్ షిప్ లను ఎంచుకోండి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత మీ దరఖాస్తులను సమర్పించండి యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి మరియు వారి భవిష్యత్తును సురక్షితముగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకోండి సహాయం కోసం సంప్రదించండి 1800 116090 టోల్ ఫ్రీ లేదా pminternship.mca.gov.in ని సందర్శించండి. ఈ కింద అందించిన లింకుల ద్వారా వీడియోల రూపంలో మీరు పూర్తి దరఖాస్తులు ప్రక్రియను చాలా వివరంగా పొందవచ్చు.

1. ప్రొఫైల్ క్రియేషన్ (ఇంగ్లీష్)-https://www. Youtube.com/watch?
2. ప్రొఫైల్ క్రియేషన్ హిందీ-https://www. Youtube.com / watch?v=WrCEpQ6BzNU
3. అభ్యర్థి అప్లికేషన్ ఇంగ్లీష్-https://www. Youtube.com/ watch?v=tWRODZVbhoE
4. అభ్యర్థి అప్లికేషన్ హిందీ-https://www.youtube.com/watch? v=0VCbbGfEVbA

“అందరం కలిసి ప్రచారం చేద్దాం మరియు మన యువత భవిష్యత్తును తీర్చిదిద్దరంలో సహాయం చేద్దాం” 10వ తరగతి 12వ తరగతి డిగ్రీ ఐటిఐ పాలిటెక్నిక్ డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవచ్చు.

# జగిత్యాలలో కలుషిత నీరు సరఫరా

## బల్దియాలో గొంతెండుతున్న జనం కలుషిత నీటితో రోగాలపాలు

జగిత్యాల్ టౌన్,మార్చి 21, (ప్రజాజ్యోతి)
జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని వాణి నగర్ లో కలుషిత నీరు సరఫరా అయ్యింది, త్రాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న కాలనీ ప్రజలు. పట్టణ ప్రజలకు తాగునీటి తిప్పలు శుక్రవారం సరఫరా చేసిన తాగునీరు మురికిగా, లేత పసుపురంగులో ఉంది. దీంతో కాలనీవాసులు ఈ నీటిని బిందెల్లో పట్టుకోలేదు. మిషన్ భగీరథ నుంచి తాగునీరు సరఫరా అవుతుంది. గతంలో ఇలాగే త్రాగునీరు



కలుషితం అవుతుందని అధికారుల దృష్టికి తీసుకెళ్తే కొన్ని రోజులు బాగానే వచ్చాయి, కానీ మళ్ళీ గత పది రోజుల నుంచి నల్ల నీళ్లు ఇలా కలుషితంగా రావడం జరుగుతుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులకు ఇంటి పన్ను వసూలు, నల్ల బిల్లు వసూల మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు అందించే త్రాగునీటి మీద లేకపాయే , పట్టణ ప్రజల ఆరోగ్యాల మీద ఎలాంటి శ్రద్ధ లేదు అని ప్రజలు వాపోతున్నారు,ఈ లాంటి నీటిని సరఫరా చేస్తే ప్రజలు వాటిని పట్టుకొని ప్రజలు తాగితే రోగాల పాలు అయ్యే అవకాశాలు మెండుగా ఉంది. ఒకవేళ జరగడానికి ఏమైనా జరిగితే ఎవరు దీనికి బాధ్యులు,అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోగలరని కాలనీవాసులు వేడుకుంటున్నారు.

## అంజయ్య కుటుంబాన్ని పరామర్శించిన రెబ్బటి రాజశేఖర్ యాదవ్

మెట్ పల్లి ప్రతినిధి,మార్చి 21, ప్రజా జ్యోతి :
మండలం వెంపేట్ గ్రామానికి చెందిన రాచర్ల అంజయ్య యాదవ్ కి చెందిన 26 గొర్రు కుక్కల దాడిలో మరణించడం, 8గొర్రెలు తీవ్ర గాయలై చావుబ్రతుకుల్లో ఉండడం దురదృష్టకరమని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యూత్ అధ్యక్షులు రెబ్బటి రాజశేఖర్ యాదవ్ మాట్లాడారు, అంజయ్య కుటుంబాన్ని పరామర్శించి సుమారు రెండు నుండి మూడులక్షల నష్టం జరిగిందని మరణించిన



గొర్రెలకు సంబంధిత మండల మరియు జిల్లా అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అందేలా మావంతు కృషి చేస్తామని అన్నారు, యాదవులకు ఏ ఆపద వచ్చిన వంద సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిల భారత యాదవ్ మహాసభ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయమార్కెట్ కమిటి డైరెక్టర్ గోరుమంతుల ప్రవీణ్ కుమార్, జిల్లా యూత్ కార్యదర్శి మహేష్ యాదవ్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు రెబ్బస్ మధు యాదవ్, ముక్కెర శ్రీనివాస్ యాదవ్, వేణు యాదవ్ లు పాల్గొన్నారు.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో, మార్చి21, ప్రజాజ్యోతి
శుక్రవారం రోజున జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హై స్కూల్, పురానిపేట ప్రభుత్వ హై స్కూల్, కోరుట్ల పట్టణంలోని ఎస్ ఎఫ్ ఎస్ ప్రైవేట్ హై స్కూల్లో జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రలను లను పరిశీలించారు.
జిల్లాలో మొత్తం 11,855 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు అని వీరి కోసం 67 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత



వాతావరణంలో జరుగుతున్నాయి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, జిల్లా విద్యా శాఖ అధికారి రాము, ఎమ్మార్వో రామ్మోహన్ తదితర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి దృష్టికి రామగుండం సమస్యలు

గోదావరిఖని , మార్చి 21 (ప్రజా జ్యోతి)
రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన వివిధ సమస్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాకూర్ తెలిపారు.శుక్రవారం సీఎం తో కలిసి అసెంబ్లీకి వెళ్లిన రామగుండం ఎమ్మెల్యే పలు విషయాలు చర్చించినట్లు చెప్పారు.ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి,రామగుండం నియోజకవర్గ సమస్యలు,ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు ఇతర అంశాలపై ముఖ్యమంత్రితో మాట్లాడినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.సింగరేణి కార్మికుల సమస్యలు,మారుపేర్ల విజిలెన్స్ పెండింగ్ కేసులు,రామగుండం పారిశ్రామికాభివృద్ధి,పట్టణ ప్రగతి,రోడ్లు,డ్రైనేజీ,గృహ నిర్మాణం,విద్య,ఆరోగ్య సేవల విస్తరణ వంటి ముఖ్య అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించనున్నట్లు చెప్పారు. రామగుండం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని,సింగరేణి కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని,వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి తో వెళ్లిన వారిలో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తోపాటు,సంబంధిత మంత్రులు ఉన్నారు.



# సింగారావుపేట (రాయికల్ సెక్షన్), భూపతిపూర్ (వడ్డేలింగాపూర్ సెక్షన్) గ్రామాలలో పోలం బాట కార్యక్రమం

రాయికల్ మండలం, మార్చి21 ( ప్రజా జ్యోతి న్యూస్ )
సింగారావుపేట మరియు భూపతిపూర్ గ్రామాల్లో పోలం బాట కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో %ూాణజు% సింధూర్ శర్మ, %ూజు% రాయికల్ శ్రీ నవీన్ తుమ్మల, %ూజు% వడ్డేలింగాపూర్ రాజేశం సబ్ ఇంజినీర్లు శాంతోష్, రాజు, శ్రీనివాస్ మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా %ూాణజు% మరియు %ూాజుం% రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా:
వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్ల అమరిక అవసరం
విద్యుత్ సామగ్రిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలు
చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్లను రైతు మిత్ర వాహనం ద్వారా మాత్రమే విద్యుత్ శాఖ



మార్పిడి చేస్తుంది, దీని కోసం ఎవరికీ డబ్బు ఇవ్వనవసరం లేదని రైతులకు అవగాహన కల్పించారు.
వేసవి కాలంలో నిరంతరమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం తీసుకుంటున్న చర్యలు
ఈ కార్యక్రమంలో సబ్ ఇంజినీర్లు శాంతోష్, రాజు, శ్రీనివాస్ మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా లో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం "సురక్షిత ప్రయాణం" అనే ప్రత్యేక కార్యక్రమం

- జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో జిల్లా అశోక్ కుమార్ ఐపిఎస్ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలు ( బ్లాక్ స్పాట్స్) సందర్శన
- రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి
- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల టౌన్,మార్చి 21, (ప్రజాజ్యోతి)
జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "సురక్షిత ప్రయాణం" అనే ప్రత్యేక కార్యక్రమని జిల్లా ఎస్పి ప్రారంబించారు. ఇందులో బాగంగా ఈరోజు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలు ( బ్లాక్ స్పాట్స్) ను నెషనల్ హైవే అథారిటీ అధికారులు, పోలీసు అధికారులతో కలిసి ఎస్పి సందర్శించారు.ఈ సందర్భం గా ఎస్పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించడం వల్లే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది కానీ ప్రమాదాలను పూర్తిగా నివారించాలంటే ప్రజల సహకారం అవసరం అని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలి, ట్రాఫిక్ నియమాలను పాటించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అధిక రోడ్డు ప్రమాదాలు జరిగే 43 ( బ్లాక్ స్పాట్స్) ప్రాంతాలను గుర్తించడం జరిగిందని వివిద శాఖల సమన్వయంతో ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల చర్యలు తీసుకోవడంతో పాటు పోలీస్ కళా బృందం ద్వారా జాతీయ రహదారి పై ఉన్న అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, హైవేలపై జరిగే యాక్సిడెంట్ లకు సంబంధించి ఫస్ట్ రెస్పాండర్స్ గా ఉండేందుకు హైవేలపై ఉన్న పెట్రోల్ బంక్ వారికి, ధాబాలో పనిచేసే వారికి, యూత్ ,విలేజెస్, కి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగించడం జరిగిందని, ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలను వివరించడానికి హెల్మెట్ అవగాహన ర్యాలీని నిర్వహించడంతోపాటు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం



జరిగిందని అన్నారు. జిల్లా లో ఎక్కువగా ప్రధాన రహదారికి కలిసే రోడ్డుల వద్ద అధిక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జాతీయ రహదారులకు ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలకు, గ్రామీణ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల గురించి ఎక్కువగా అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పి ప్రమాదాలు ఎక్కువగా జరుగు ప్రదేశాలను పరిశీలించి, రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, మార్పుల పై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.
-ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు %ఁ% స్పీడ్ బ్రేకర్లు తక్షణమే ఏర్పాటు చేయాలి.
-అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో సీసీ కెమెరాలు %ఁ% సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి.
-అధిక వేగంతో వాహనాలను నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు %-% ఫైన్ విధించడం, డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకోవాలి.
-రోడ్డు పక్కన అక్రమంగా పార్క్ చేసిన ట్రక్కులు, లారీలు, ఇతర వాహనాలను తొలగించాలి.
-రాత్రివేళ ప్రమాదాల నివారణ కోసం స్ట్రీట్ లైటింగ్ సదుపాయాలను మెరుగుపరచాలి.
-డ్రైవర్లు & ప్రయాణీకులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.
-సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం వంటి భద్రతా నిబంధనలు ఖచ్చితంగా అమలు పరచాలి.
ఎస్పి వెంట డిఎస్పి రఘు చంధర్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్, సి.ఐ లు వేణుగోపాల్ ,కృష్ణ రెడ్డి ,రవి ,ఎస్. ఐ లు సదకర్ ,నరేష్ మల్లేషం, ఏ ఈ లక్ష్మణ్, ఏఎంవిఐ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వి న్యూట్రిషన్ వార్షికోత్సవ వేడుకలు...

కరీంనగర్ బ్యూరో, మార్చి 21, (ప్రజాజ్యోతి)
నగరంలోని ధన్వి న్యూట్రిషన్ సెంటర్ 15వ వార్షికోత్సవ సందర్భంగా న్యూట్రిషనిస్ట్ సౌజన్య రవీందర్ దుబ్బాసి ఆధ్వర్యంలో వేడుకలు శుక్రవారం నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పార్చున్ మెడికేర్ హాస్పిటల్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ ఉషా కండల్, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ గంగాధర్, డాక్టర్ కిరణ్ లు హాజరయ్యారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో ఆహారపు అలవాట్లు సరిగా లేక తీసుకునే ఆహారంలో ఫైబర్ ప్రోటీన్స్, తదితర పోషకాల లోపంతో శరీరంలోని ప్రతి కణానికి కావలసిన పోషకాలు అందక అనారోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు. శరీరక శ్రమ మానసిక ఉల్లాసం సమతుల్య పోషకాహారం వలన శరీరానికి కావలసిన విటమిన్స్, మినరల్స్, ప్రోటీన్స్ న్యూట్రిషన్ ద్వారా అందడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటాడని దీనికి తోడు పాజిటివ్ కమ్యూనిటీ వలన మనస్సు కు ఆరోగ్యం లభిస్తుందన్నారు. దన్వి న్యూట్రీషన్స్ సెంటర్లో వారి యొక్క ఆహారపు అలవాట్లు మార్చుకొని సమతుల్య ఆహారం తీసుకుంటూ జీవనశైలినీ మార్చుకోవటం వలన ఆరోగ్యవంతులుగా మారుతున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ వెల్నెస్ కోచ్ లు ,500 పైగా మహిళలు పురుషులు పాల్గొన్నారు.
రక్తదాన శిబిరం
ఆసరా ఫౌండేషన్ ,నిఫా ఆర్గనైజేషన్ వారు న్యూట్రిషనిస్ట్ సౌజన్య రవీందర్ దుబ్బాసి ఆధ్వర్యంలో ధన్వి న్యూట్రిషన్ సెంటర్ 15వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన





శిబిరం నిర్వహించారు.చాలా మంది రక్తదాతలు రక్తదానం చేసినారు. వారికి ఫౌండేషన్ వారు సర్టిఫికెట్ తో పాటు పండ్లు, న్యూట్రిషన్ అందించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం వలన ఇతరులకు ప్రాణదాతలు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రాపోలు గోపీకృష్ణ ,తెలంగాణ నిఫా ఆర్గనైజేషన్ బాధ్యులు కె. యాదవరాజు కొలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాల్లో జగిత్యాల ఎన్ ఎస్ వి కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

జగిత్యాల టౌన్, మార్చి21, ప్రజాజ్యోతి:
కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ప్రకటించిన డిగ్రీ ఫలితాలలో జగిత్యాల ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు బీఎస్సీ మ్యాథమెటిక్స్ స్టాటస్టిక్స్ డాటా సైన్స్ విభాగంలో ముద్దం అఖిల 9.58 జిపిఏతో శాతవాహన యూనివర్సిటీ మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది అలాగే లైఫ్ సైన్స్



విభాగంలో పురెల్ల సాత్విక 9.33తో యూనివర్సిటీ రెండవ స్థానం దాసరి రమణి 9.24 జిపిఏతో యూనివర్సిటీ మూడవ స్థానాన్ని కైవసం చేసుకున్నారు బి బి ఏ విభాగం నుండి ఒడ్నాల వర్ష 9.07 జిపిఏతో యూనివర్సిటీ ఐదవ స్థానం బీకాం విభాగం నుండి సుంకే వైష్ణవి 9.06తో యూనివర్సిటీ రెండవ స్థానం కైవసం చేసుకున్నారు అదే విధంగా 9 జిపిఏ పైన 14 మంది విద్యార్థులు 8.5 జిపిఏ పైన 40 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు, ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ యాదగిరి రామకృష్ణ, అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్ సర్టిఫికెట్ తో పాటుగా పుష్పగుచ్చం ఇచ్చి ప్రత్యేకంగా అభినందించారు, యూనివర్సిటీ స్థాయి ర్యాంకులు ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల సాధించడం జగిత్యాల జిల్లాకే గర్వకారణం అని ఇంతటి ఉత్తమ ప్రతిభ కనబరచడానికి ప్రోత్సహించిన అధ్యాపకులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు ఉత్తమ ర్యాంకులే కాకుండా కళాశాల ఓవరాల్ ఉత్తీర్ణత శాతం కూడా 65% పైగావచ్చింది కాబట్టి డిగ్రీ విద్యకు అత్యుత్తమ కళాశాల ఎన్ ఎస్ వి డిగ్రీ కళాశాల అని కొనియాడారు ఈ సందర్భంగా కళాశాల అకాడమీ డైరెక్టర్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ డిగ్రీ తో పాటుగా ఇప్పటి నుండే పీజీ ఎంట్రెన్స్ లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాబోయే రోజుల్లో కూడా ఉత్తమ ర్యాంకులు సాధించాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ అకాడమిక్ డైరెక్టర్ శ్రీపాద నరేష్, మరియు ప్రిన్సిపాల్ గోపు మునిందర్ రెడ్డి, కస్తూరి మల్లికార్జున్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గోదావరిఖని నుంచి భద్రాద్రి రామయ్యకు తలంబ్రాలు

గోదావరిఖని , మార్చి 21 (ప్రజా జ్యోతి)
భద్రాచలం కోదండరామయ్య సన్నిధికి గోదావరిఖని నుంచి తలంబ్రాలు వెళ్లనున్నాయి.సీతారామ కళ్యాణం నేపథ్యంలో చేతితో వడ్లను వలసిన తలంబ్రాలను భద్రాచలం రామాలయానికి తీసుకెళ్లనున్నారు.శుక్రవారం స్థానిక మార్కండేయ కాలనీలోని



శివాలయంలో చేతితో వడ్లను వలిచే కార్యక్రమం నిర్వహించారు.108 మంది ముత్తైదువులు హాజరై రామనామ స్మరణలు చేస్తూ చేతితో వడ్లను వలిచారు.ఈ తలంబ్రాలను శనివారం భద్రాచలం దేవాలయంలో అప్పగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుర్గా వాహిని మాతృశక్తి జిల్లా సహ సమయోజక అన్నపూర్ణ,విహెచ్ పి సభ్యులు ఇంద్ర,ఉత్సవ కమిటీ అధ్యక్షులు మంచి కట్ల బిక్షపతి,ప్రధాన కార్యదర్శి బండారి రాజమల్లు,ఉపాధ్యక్షులు తాటిపాముల రాజేష్,లెంకల రాజిరెడ్డి,తోకల మల్లయ్య,బోయిరి కొమరయ్య,బత్తుల నారాయణ పాల్గొన్నారు.

# అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ సీజ్..

## అక్రమంగా ఇసుక, మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు.. ఎస్సై నరేష్

ముత్తారం మార్చి 21 ప్రజాజ్యోతి
శుక్రవారం రోజు మండల పోలీస్ తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టుకున్నారు. ఖమ్మంపల్లి గ్రామ శివారులో పెద్ది లక్ష్మీరాజం %ం/శీ% లక్ష్మయ్య ,వయస్సు 35 సంలు,కులం నాయకపు , సందరెల్లి గ్రామానికి చెందిన అతను ఖమ్మంపల్లి ప్రాంతంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్ ను ఆపి పరిశీలించగ పత్రాలు లేవు. వెంటనే ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను, డ్రైవర్ను ముత్తర%శీ% పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి కేసు నమోదు చేసి, ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దేవేందర్, కానిస్టేబుల్ అశోక్ సంతోష్, పాల్గొన్నారు. ఈ విధంగా ఎవరైనా అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను, మట్టి రవాణా చేస్తే చట్ట ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు..



# కాంగ్రెస్ పాలన...ప్రజా పాలనా... రాక్షస పాలనా

- అభివృద్ధి బిల్లుల కోసం మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు
- మాజీ సర్పంచుల ఐక్యవేదిక అధ్యక్షుడు లక్ష్మీరాజం

కరీంనగర్ బ్యూరో,మార్చి21, (ప్రజాజ్యోతి)
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన నిర్వహిస్తున్నదా లేక రాక్షస పాలన సాగిస్తున్నదా అనే ప్రశ్నను మాజీ సర్పంచుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు లక్ష్మీరాజం అలియాస్ సాగర్ లేవనెత్తారు. అభివృద్ధి బిల్లుల విడుదలకు మోకాలడ్డుతున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా తప్పుబడుతూ, జిల్లా వ్యాప్తంగా వరుస ఆందోళనలకు సిద్ధమవుతున్నట్లు ఆయన ప్రకటించారు.
జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడిన లక్ష్మీరాజం, "ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు వదిలేసి, ఇప్పుడు కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన చర్య కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లుల కోసం మంత్రుల చుట్టూ తిరిగినా, నిరాశే మిగిలిందని విమర్శించారు. నాయకుల ఎదుట మా సమస్యలు చెప్పుకోవడం తప్పేనా అన్నారు .అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలను కలవడం అనైతికమా అంటూ ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మార్చి నాటికి బిల్లుల విడుదలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం ప్రకటించకపోతే, తాము ఆందోళనలను మరింత తీవ్రతరం చేయడం అనివార్యమని పేర్కొన్నారు.



# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

కొత్తగూడెం, మార్చి 21, ప్రజాజ్యోతి :
ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 2 వరకు జరుగుతున్న పదవ తరగతి పరీక్షలు శుక్రవారం మొదటిరోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు ముందస్తుగానే హాజరయ్యారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను విద్యాశాఖ అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేశారు. వేసవిలో జరుగుతున్న పరీక్షలు ఒక వైపు ఎండలు మండుతున్నప్పటికీ ఎండ వేడిమి



తట్టుకుంటూ విద్యార్థులు జిల్లా వ్యాప్తంగా 99 శాతం పరీక్షకు హాజరయ్యారు. అట్టహాసంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరుపై జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేశారు. వేసవి లో విద్యార్థులు వడదెబ్బ తగలకుండా ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలకు ఏఎన్ఎంలను నియమించారు. మొదటి రోజు జరిగిన పరీక్షలకు జిల్లా కలెక్టర్ కొత్తగూడెం బాబు క్యాంపులోని లిటిల్ బర్డ్స్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

# రాష్ట్రంలో మళ్ళీ కొలువుల పండగ

## 30,228 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మాట్లాడుతూ 15 నెలల్లో 58,868 నియమాకాలతో ఇప్పటికే రికార్డు అదనంగా 30,228 నియామకాలకు ప్రభుత్వం కసరత్తు ఇందులో గ్రూప్ 1,2,3 ద్వారా త్వరలో 2,711 పోస్టుల భర్తీ 14,236 అంగన్వాడీ పోస్టులకు ఇటీవలే ఆమోదం గ్రామస్థాయిలో మరో 10,954 గ్రామ పాలనాధికారుల పోస్టులు ఉన్నాయి అన్నారు.



# ప్రైవేటు ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి

కల్లూరు మార్చి 21(ప్రజా జ్యోతి): కల్లూరులోని చైతన్య ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రిలో



పలు రికార్డులు,ఐసియు రూమ్, వార్డులు,ల్యాబ్ పరిశీలించారు.ఆసుపత్రి సేవలు, ఫీజుల పట్టికను ప్రదర్శించాలని,అర్హత ఉన్న సిబ్బందిని విధుల్లోకి తీసుకోవాలని,ల్యాబ్ లో అవసరం లేని పరీక్షలు చేయరాదని రోగుల వద్ద అధిక ఫీజులు వసూలు చేయరాదని అన్ని రకాల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని,నిభందనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని వైద్యుడు డాక్టర్ చైతన్యకి సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నవ్యకాంత్,మాస్ మీడియా అధికారి సాంబ శివ రెడ్డి డిపివో దుర్గ,హెల్త్ సూపర్వైజర్ రామారావు పాల్గొన్నారు.

# బీద ముస్లింలను మరిసిన కాంగ్రెస్ ప్రభుత్వం.

## రంజాన్ తోఫా అడ్రస్ లేదు.: షేక్ గౌసిద్దీన్.

కారేపల్లి, మార్చి 21,ప్రజా జ్యోతి:
కాంగ్రెస్ ప్రభుత్వం బీద ముస్లింలను మరిచారని రంజాన్ తోఫా కు అడ్రస్ లేదని బీద ముస్లింలకు అన్యాయం చేశారని జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ముస్లింసులకు ,అన్యాయం చేస్తున్నదని, సింగరేణి మండల కేంద్రంలో షాది ఖానా నిరుపయోగంగా మారింది.



అధికారులు పట్టించుకోవటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రంజాన్ తోఫా తోపాటు ఇఫ్తార్ విందు, మసీద్ పంతులు కి మోజంలకి నెలవారీగా రూ 5000 లు గౌరవ వేతనం ఇవ్వడం జరిగింది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే షాది ఖానా ఉపయోగపడేలాగ ఉన్న భవనాన్ని వాడుక లోకి తేవాలని గతంలో కూడా చాలాసార్లు అధికారులకి విజ్ఞాపనలు చేసిన పట్టించుకోలేదని భవనం చుట్టూను పిచ్చి చెట్లతో అపరిశుభ్రతగా ఉందని జిల్లా మైనార్టీ నాయకులు, కారేపల్లి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు ఎస్కే గౌసుద్దీన్ అధికారులను కోరారు. షాది ఖానా భవనాన్ని వాడుకలోకి తెస్తే ఇఫ్తార్ విందుకు, పెళ్లిళ్లకు ఫంక్షన్స్ కు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇదే క్రమంలో తన సొంత ఖర్చులతో బీదలకు నిత్యవసర వస్తువులు వంట సామాగ్రిని అందజేశారు.

# ఐపిఎల్ బెట్టింగ్ షురూ!

- -అన్ లైన్ లోనే జోరుగా బెట్టింగ్?
- -ప్రధాన అడ్డాలలో గుట్టుగా సాగనున్న బెట్టింగ్
- -ఐపీఎల్ బెట్టింగ్ లకు కళ్లెం వేసేనా?
- -ఇండియా వేదికగా ఐపీఎల్
- -నేటి నుంచి ప్రారంభం..
- -74 మ్యాచ్ లు

## -మే 25న ఫైనల్ మ్యాచ్

ఇల్లందు, మార్చి 21, ప్రజాజ్యోతి:
నేటి నుంచి ఐపీఎల్ సీజన్ ప్రారంభం కానుంది. యువతతో పాటు మిగిలిన వారికి క్రికెట్ మోజు వల్ల బెట్టింగ్ కు దారి తీస్తుంది. రూ.1000 నుంచి రూ. లక్షల్లో బెట్టింగులు పెడుతుంటారు. జిల్లాలో ప్రధాన ప్రాంతాలతో పాటు ఇల్లందులోని కొత్త బస్టాండ్, గోవింద్ సెంటర్, 24 ఏరియా, 21పిట్, స్టేషన్ బస్తి, బుగ్గ వాగు ఏరియా, కూరగాయల మార్కెట్, సీతారామ టాకీస్ ఏరియా, జగదాంబ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, జేకే కాలనీ, కరెంట్ ఆఫీస్ ఏరియాలలో జోరుగా బెట్టింగ్ లు నడిచే అవకాశాలు ఉన్నాయని సమాచారం. క్రికెట్ బెట్టింగ్, చెడు వ్యసనాలకు బానిసలై డబ్బుల కోసం యువత చెడు మార్గాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును జైలు పాలు చేసుకున్న సంఘటనలు లేకపోలేదు. క్రికెట్ ను టైమ్ పాస్ గా చేస్తూ ఉండగా ప్రస్తుతం ఐపీఎల్ వల్ల వ్యసనంగా మారిందనే చెప్పొచ్చు. ఐపీఎల్ ప్రారంభం నుంచి ఫైనల్ మ్యాచ్ వరకు జోరుగా బెట్టింగులు కొనసాగుతాయి. రేపటి




నుంచి ప్రారంభమైన ఐపీఎల్ లో సుమారుగా 74 మ్యాచ్ లతో కొనసాగనున్నది. ఈ సీజన్ ఐపీఎల్ లో 10 జట్లు పోటీ పడనున్నాయి. మే 25న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. బెట్టింగ్ లకు పాల్పడే వారిని అరెస్ట్ చేసిన ఘటనలు ఉన్న నేపథ్యంలో బెట్టింగ్ రాయుళ్లు రహస్యంగా ఫోన్లలో మాట్లాడి ఆన్ లైన్ ద్వారానే లావాదేవీలు చేస్తారని సమాచారం. కొన్ని ప్రాంతాలను అడ్డాలుగా చేసుకొని బెట్టింగ్ నిర్వహించడం జరుగుతుంది. ఒకవేళ ఆ ప్రదేశం ఎవరికైనా తెలిసినట్లు అనుమానం వస్తే వేరే ప్రాంతానికి మార్చడం జరుగుతుందని తెలుస్తుంది. మ్యాచ్ జరిగే గంట ముందు నుంచి ఫోన్ లలో కానీ, ఒక ప్రదేశానికి చేరుకొని ఏ జట్టుపై బెట్టింగ్ చేస్తారోనని నిర్ణయించుకుంటారు. అంతే కాకుండా ఒక ఓవర్ లో ఎన్ని ఫోర్లు, సిక్స్ లు, వికెట్స్ పడతాయో కూడా బెట్టింగ్ నిర్వహించడం గమనార్హం. అంతే కాకుండా గతంలో బెట్టింగులు నిర్వహించిన వారే తప్ప కొత్త వారు వస్తే అలాంటిది ఏమి లేదని చెప్పడం విశేషం. పాత వారితో కలిసి వస్తే అంగీకరించడం జరుగుతున్నట్లు తెలుస్తుంది. బెట్టింగ్ లకు పాల్పడే వారు వారి స్థాయిని మించి బెట్టింగ్ లకు పాల్పడుతున్నారని తెలుస్తుంది. పోలీస్ అధికారులు ప్రధాన ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేసి ఐపీఎల్ బెట్టింగులు నిర్వహిస్తున్న వారిపై, బెట్టింగ్ రాయుళ్లను కట్టడి చేయకపోతే జీవితాలు నాశనం అయ్యే ప్రమాదం లేకపోలేదు.

### ఐపీఎల్ బెట్టింగ్ పై ప్రత్యేక నిఘా: బత్తుల సత్యనారాయణ, సిఐ, ఇల్లందు



ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎక్కడైనా బెట్టింగ్ కు పాల్పడినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది. బెట్టింగ్ ల వల్ల జీవితం నాశనం అయ్యే ప్రమాదం ఉంది. తల్లిదండ్రులు యువత నడవడికలపై శ్రద్ధ వహించాలి. బెట్టింగ్ ల వల్ల ఆర్థికంగా నష్టపోయి, చివరకు ప్రాణాలు తీసుకునే పరిస్థితి లేకపోలేదు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్రత కల్పించడం హర్షనీయం

ఇల్లందు, మార్చి 21, ప్రజాజ్యోతి :
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్రత కల్పించడం హర్షనీయమని ఎస్సీ వర్గీకరణ ఉద్యమ నాయకుడు, టియంఆర్పిఎస్ రాష్ట్ర



కార్యదర్శి, దళిత రత్న మేకల శ్యామ్ మాదిగ పేర్కొన్నారు. శుక్రవారం టియంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు ఆదేశాల మేరకు కొత్త బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కొమరం భీమ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనర్సింహ మాదిగ, కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర మంత్రులు, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మిగిలిన ఎమ్మెల్యేలకు మాదిగ, మాదిగ ఉపకులాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తమకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టియంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచపల్లి చంద్రశేఖర్ మాదిగ, మాదిగ యువసేన జిల్లా అధ్యక్షుడు తాళ్ల శివ మాదిగ, మాదిగ మహిళా కమిటీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు వంగూరు దేవమ్మ, మాదిగ మహిళ కమిటీ పట్టణ అధ్యక్షులు బొజ్జ రాణి, టియంఆర్పిఎస్ ఇల్లందు పట్టణ అధ్యక్షుడు టేకుమట్ల దుర్గాప్రసాద్ మాదిగ, టియంఆర్పిఎస్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి తిప్పారపు ప్రసాద్ మాదిగ, టియంఆర్పిఎస్ యువసేన పట్టణ కమిటీ అధ్యక్షులు మెంతన ప్రకాష్ మాదిగ, జిల్లా కమిటీ సభ్యులు నేలమరి నాగరాజు మాదిగ, మాదిగ యువసేన నియోజకవర్గం అధ్యక్షులు పెరక సురేష్ మాదిగ, మేకల ప్రసాద్, సాయి, జీవన్ మాదిగ, సరికొండ పద్మ, జానకి, సరస్వతి, బోశాల నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# తొలి రోజు పది పరీక్షలు ప్రశాంతం : జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 21, ప్రజా జ్యోతి :
పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షల ప్రారంభంలో భాగంగా తొలిరోజు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని





లిటిల్ బర్డ్స్ పాఠశాల , పాల్వంచలోని కేటీపీఎస్ కాలనీలో, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు ఏర్పాటుచేసిన వసతులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష రాసే తరగతులను, సీసీ కెమెరాలు అమరిక, పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, విద్యార్థులు కూర్చుని పరీక్ష రాసేందుకు వీలుగా ఏర్పాటు చేసిన బెంచీలను గమనించి, అధికారులకు పలు సూచనలు చేశారు. పరిక్షా కేంద్రాల చుట్టూ ప్రహరీ గోడలు సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలను శుభ్రంగా ఉంచుకోవాలని చిత్తు కాగితాలు లేకుండా, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిబంధన ప్రకారం వసతులు కల్పించాలని ఆదేశించారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లకు లోను కాకుండా పరీక్షలు మంచిగా రాయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా మొదటిరోజు ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభమైన పరీక్షలు మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరిగాయని, జిల్లావ్యాప్తంగా 12,269 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 99% హాజరు నమోదు అయిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు విద్యార్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారని, తొలి రోజు విద్యార్థులందరూ ప్రశాంతంగా పరీక్షలు రాశారని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులు ఒత్తిడికి గురు కాకుండా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పరీక్ష కేంద్ర సిబ్బందితోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పూవ్వాళ్ళ దుర్గాప్రసాద్ ని కలిసిన కాంగ్రెస్ పార్టీ సిటీ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె అబ్బాస్ బేగ్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఎస్కే అబ్బాస్ బిగ్ ఆధ్వర్యంలోఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



ని కలవడం జరిగింది. రానున్న రోజుల్లో ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను గుర్తించాలని కోరరు. గత ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఎన్ని ఆఫర్లు వచ్చినా మా జెండా ఒకటే కాంగ్రెస్. కష్టకాలంలో తోడున్నం. కాంగ్రెస్ కి అధికారం వచ్చిన తర్వాత మమ్మల్ని గుర్తించాలని చెప్పడం జరిగింది. డివిజన్ స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు గుర్తించాలని మేము కోరాం దానికి జిల్లా అధ్యక్షులు మాకు సానుకూలంగా హామీ ఇచ్చారు. . ఈ కార్యక్రమంలో లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్స్ సయ్యద్ ఫరీద్ ఖాద్రి,సయ్యద్ మహమూద్,సయ్యద్ జహీర్, సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్, అబ్దుల్ ఆహాద్,మహమ్మద్ ఖాదిరుల్ల, షేక్ యాకుబ్ పాషా, షేక్ గౌస్, షేక్ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# అతి తక్కువ సమయంలో విద్యుత్ త్ పునరుద్ధరణ

## విద్యుత్ అధికారి ఇనుగుర్తి ఇనుగుర్తి శ్రీనివాసాచారి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ప్రకృతి వైపరీత్యాల వలన భారీ వర్షాలు , ఈదురు గాలులు సంభవించినపుడు అతి తక్కువ సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేపట్టడానికి "హైపర్" అనే కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని ఖమ్మం సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి తెలిపారు .
"హైపర్" అనగా :
H- హెడ్ క్వార్టర్ లో అప్రమత్తంగా ఉండుట
A- సిబ్బంది , సామాగ్రి సమీకరణ
I - సమాచార సేకరణ , చేరవేయుట
P- పటిష్ట వ్యూహాన్ని అమలు పరచుట
E- నిర్దిష్ట కార్యాచరణ అమలు
R - విద్యుత్ సరఫరా పున్నరుద్ధరించుట. సమర్థవంతంగా " హైపర్ "ను నిర్వర్తించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి భాద్యతతో హెడ్ క్వార్టర్ లో ఉండి అవసరమైన మెటీరియల్, సిబ్బంది ఏర్పాటు చేసుకోవాలి . అనంతరం సమాచారాన్ని తీసుకొని అట్టి సమాచారాన్ని సరిగ్గా చేరవేయడం , మెటీరియల్, సిబ్బంది ని సమీకరించి ప్రణాళిక చేయడం తదనంతరం




అమలు చేయడం, విద్యుత్ సరఫరాను పున్నరుద్ధరించడం. ఈ " హైపర్ " కార్యాచరణ ప్రణాళిక భారీ వర్షాలు , ఈదురు గాలులు సంభవించినపుడు చాల బాగా ఉపయోగపడుతుందని , విద్యుత్ పున్నరుద్దరణ వేగవంతం అవుతుందని వివరించారు . వినియోగదారులకు అతి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా అందించడానికి ఎంతగానో దోహద పడుతుందని అన్నారు . వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కార్యాచరణను మెరుగు పరుచుకుంటూ గణనీయమైన అభివృద్ధి సాధించే దిశగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు .

# బాధితుడికి పొంగులేటి సాయం

కారేపల్లి, మార్చి 21, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కేంద్రంలోని మసీద్ సెంటర్లో నివాసముండే బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ నాయకులు,



గ్రామీణ వైద్యులు సాదిక్ ఆలీ పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి, చికిత్స పొందుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయన ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేక, చికిత్సకు సైతం డబ్బులు లేని దీనస్థితిలో ఉన్నాడని మండల నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం తన ప్రధాన అనుచరుడు అయిన మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు ద్వారా పదివేల రూపాయలను సాదిక్ ఆలీకి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరావు,ఎండి యాకుబ్ అలీ,తొగర శ్రీను,ఎస్.కె మజిద్ పాషా,ఆదెర్ల రామారావు ,తదిరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎస్సై రాజా రామ్

కారేపల్లి,మార్చ్21, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల వ్యాప్తంగా శుక్రవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి.మండల వ్యాప్తంగా మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా ఈ పరీక్ష కేంద్రాలను కారేపల్లి ఎస్సై ఎన్ రాజారామ్ పర్యవేక్షించారు.పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారు.పరీక్షా కేంద్రాల వద్ద ముందస్తు చర్యల్లో భాగంగా 144 సెక్షన్ ను విధిస్తూ..జిరాక్స్ సెంటర్లను సైతం మూంచి వేశారు.విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా అన్ని రకాలుగా భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.



